# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




2

టెక్నాలజీ వినియోగంలో ఎథిక్స్ పాటించాల్సిందే: ప్రధాని మోదీ


సంపుటి:01 సంచిక:02 బుధవారం అక్టోబర్ 16, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Ananthapuramu, Vijayawada Circulated at AndhraPradesh & Telangana


# జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రుల నియామకం

**-అభివృద్ధి, సంక్షేమంపై ఫోకస్ పెట్టాలి**
**-మంత్రులకు ఇతర జిల్లాల్లో బాధ్యతలు**
**-సీఎం చంద్రబాబు ఆదేశాలు**
**-విజయనగరం జిల్లాకు అనిత**
**-మన్యం, కోనసీమ జిల్లాలకు అచ్చెన్నాయుడు**
**-ఏలూరు జిల్లాకు నాదెండ్ల మనోహర్**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ఏపీలో వివిధ జిల్లాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించే బాధ్యతలను రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వం అప్పగించింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రులుగా తమ జిల్లాలోని అభివృద్ధి, సంక్షేమాన్ని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షించే బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ సెర్ప్, ఎన్ ఆర్ ఐ సాధికారిత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను శ్రీకాకుళం జిల్లా ఇన్ చార్జిగా నియమించారు.వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెం నాయుడును పార్వతీపురం మన్యం జిల్లా ఇన్ చార్జిగా, హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను విజయనగరం జిల్లా ఇన్ చార్జిగా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామిని విశాఖపట్నం జిల్లాగా, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్ చార్జిగా, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను అనకాపల్లి జిల్లా ఇన్ చార్జిగా, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణను కాకినాడ జిల్లా ఇన్ చార్జిగా, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును తూర్పు గోదావరి జిల్లా ఇన్ చార్జిగా, మత్స్యకార పరిశ్రమల శాఖ మంత్రి కింజరపు అచ్చెం నాయుడును ఇచ్చారు.బాబా సాహెబ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్ చార్జిగా, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను ఏలూరు జిల్లా ఇన్ చార్జిగా , ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ చార్జిగా, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ను ఎన్టీఆర్ జిల్లా ఇన్ చార్జిగా, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను కృష్ణాజిల్లా ఇన్ చార్జిగా, ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను పల్నాడు జిల్లా ఇన్ చార్జిగా , పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ ను గుంటూరు జిల్లా ఇన్ చార్జి గా,



గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథికి కేటాయించారు.బాపట్ల జిల్లా ఇన్ చార్జిగా, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిని ప్రకాశం జిల్లా ఇన్ చార్జిగా, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం ఫరూక్ ను నెల్లూరు జిల్లా ఇన్ చార్జిగా, జలవనురల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ను

మిగతా 2లో

మోగిన ఎన్నికల నగారా.. **మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల..**

## మహారాష్ట్రలో నవంబర్ 20న పోలింగ్, ఝూర్ఖండ్‌లో రెండు విడతలు



### నవంబర్ 23న ఫలితాలు

**-అక్టోబర్ 22న నోటిఫికేషన్, 29 వరకు నామినేషన్ల స్వీకరణ**
**-ఝూర్ఖండ్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు**

2

## ఎన్నికల్లో ఉచిత హామీలపై కేంద్రానికి, ఇసికి నోటీసులు



**-ఉచిత హామీలను లంచాలుగా పరిగణించాలంటూ బెంగళూరు న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్**
**-ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ**
**-ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న పలు కేసులను కూడా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం**

## 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు భేటీ

2

## ఏనుగుల దాడిలో రైతు మరణం బాధాకరం : పవన్ కల్యాణ్



## "ముంబయి సినీ నటి కేసు" - ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

**-బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన క్రాంతి రాణా, విశాల్ గున్ని, సత్యనారాయణ**
**-కౌంటర్లు వేసేందుకు సమయం కావాలన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్**
**-ఈ నెల 23కు విచారణను వాయిదా వేసిన కోర్టు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో ఐపీఎస్ అధికారులు క్రాంతి రాణా టాటా, విశాల్ గున్ని, అప్పటి దర్యాప్తు అధికారి సత్యనారాయణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా... తాజాగా ఈ కేసును సీఐడీకి అప్పగించారని, కౌంటర్లు వేసేందుకు సమయం ఇవ్వాలని కోర్టును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. కేసు డిస్పోజ్ అయ్యేంత వరకు పోలీస్ అధికారులకు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. ఈ క్రమంలో తదుపరి విచారణను ఈ నెల 23కు హైకోర్టు వాయిదా వేసింది.

## సజ్జల రామకృష్ణారెడ్డిపై లుక్ అవుట్ నోటీసు ఉంది

### డీజీపీ ద్వారకా తిరుమలరావు



ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డిపై లుకౌట్ నోటీసు ఉందని డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఒక కేసు విషయంలో గుంటూరు జిల్లా ఎస్పీ...సజ్జలకు లుకౌట్ నోటీసు జారీ చేశారన్నారు. ఈ కేసులో సజ్జలను చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ స్వతంత్ర విచారణలో రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదని డీజీపీ ద్వారకా తిరుమల రావు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్వతంత్ర దర్యాప్తు బృందంలో ఇద్దరు సీబీఐ అధికారులు, ఇద్దరు రాష్ట్ర పోలీసులు, ఒక ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారి ఉంటారన్నారు. రాష్ట్రం నుంచి ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీ, డీఐజీ గోపీనాథ్ జెట్టి పేర్లను సూచించామన్నారు. టీడీపీ ఆఫీసు, చంద్రబాబు ఇంటిపై కేసులతో పాటు మరో రెండు కేసుల్ని సీఐడీకి బదిలీ చేశామని డీజీపీ ద్వారకా తిరుమల రావు తెలిపారు. వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుకౌట్ నోటీసు ఉందన్నారు. ఒక కేసు విషయంలో గుంటూరు జిల్లా ఎస్పీ లుకౌట్ నోటీస్ జారీ చేశారని పేర్కొన్నారు. ఆ కేసుకు సంబంధించి చట్టపరమైన తీసుకునే వీలుందన్నారు.

మిగతా 2లో



## టీడీపీ, కూటమి నాయకులకే సంపద సృష్టి

**-అదే మద్యం పాలసీ.. వైన్‌షాప్‌ల కేటాయింపు**
**-ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి**
**-టీడీపీ, కూటమి నాయకుల ఆదాయం పెంపు**
**-దాదాపు అన్ని వైన్‌షాప్‌లూ వారికే కేటాయింపు**
**-రాష్ట్రంలో ఇక విచ్చలవిడిగా మద్యం.. బెల్ట్‌షాప్‌లు**
**-మాజీ మంత్రి అమర్‌నాథ్**

2

# రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

**-అత్యాచారాలు, దాడులకు పాల్పడే వారిపై తక్షణమే కఠిన చర్యలు**
**-శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం చేసిన నిందితులను 48 గంటలలో పట్టుకుని రిమాండ్ కు పంపాం**
**-శ్రీ సత్యసాయి & బాపట్ల జిల్లాల్లో మహిళలపై జరిగిన అత్యాచార కేసులు ప్రత్యేక కోర్టు ద్వారా విచారణకు హైకోర్టుకు లేఖ**
**-హోమ్ మంత్రి వంగలపూడి అనిత**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, అత్యాచారాలకు, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఏ మాత్రం వెనుకాడే ప్రసక్తే లేదని రాష్ట్ర హోమ్ మరి యు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్లో డి.జి.పి. ద్వారకా తిరుమలరావు, లా అండ్ ఆర్డర్ ఐ.జి. శ్రీకాంత్ తో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత నిస్తూ తరచుగా డి.జి.పి., పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై ఏ మాత్రం దాడులు, అత్యాచారాలు జరిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ సంబంధిత జిల్లాల ఎస్పీలతో నేరుగా మాట్లాడుతూ పోలీస్ యంత్రాగాన్ని అప్రమత్తం చేయడమే కాకుండా నిందితులను వెంటనే పట్టు కుని శిక్షపడేలా చేయడం జరుగుచున్నదన్నారు. ఈ




నెల 12 వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం జరగడం అనేది ఒక దురదృష్టకరమైన సంఘటన అని, అయితే ఈ కేసుకు సంబందించిన నిందితులను 48 గంటల్లోనే పట్టుకుని రిమాండుకు పంపడం జరిగిందన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడ ఇంద్ర కీలాద్రిపై మరియు తిరుమల్లో బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసే

మిగతా 2లో

# నారీ శక్తి

యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతా'యత్రేతాస్తున పూజ్యంతే సర్వాస్తత్రాశురా' క్రియా' ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో, ఎక్కడ స్త్రీలను దేవతగా భావించి పూజిస్తారో, అక్కడ సర్వసంపదలూ ఉండడమేకాక రథ, గజ, తురగ పదాదులతో కూడిన లక్ష్మీ దేవి అచంచలయై నిలబడుతుంది. మరి ఇలా ఇక్కడ జరుగుతుందా...అనేది విజ్ఞులైన కళా కారులు ఆలోచించాలి



నారీ శక్తి లో నిజం ఎంత?!మరి నారీమణులకు న్యాయం జరుగుతుందా! నేటి రోజుల్లో కూడా నారీమణులకు అన్యాయం జరుగుతుందిగా! నారీశక్తి పేరుకేనా లేక ప్రచారానికా?!నారీమణులు నయవంచనకు గురి అవుతున్నారా, గురి చేస్తున్నారా?! నడిబజారులో నారీమణిని అవమాన పరుస్తున్నా కూడా అడ్డుకునే వారెవరు?! న్యాయమన్నది కేవలం నాటకమేనా?! అక్కడ న్యాయదేవత కళ్ళకు గంతలు, ఇక్కడ నారీమణులకు అగచాట్లు తప్పవా?! నాటి ధుష్యసుడ్ని శ్రీకృష్ణుడు అంతమందించాడు, సూర్పనఖ ముక్కు చెవులు కోసి పంపాడు లక్ష్మణుడు. మరి నేటి దృశ్యాసులను సూర్పనకలను ఎదిరించి అంతమందించేది ఎవరు? ఓ నారీ.. ఆలోచించు ఓ సారి! సృష్టికర్త ఒక బ్రహ్మ అతనిని సృష్టించినది ఒక అమ్మ కదా! అంతటి విలువైన అమ్మ స్థానంలో ఉన్న స్త్రీకి కమ్మని మాటలు చెబుతూ, కుట్రలు, కుతంత్రాలు చేస్తుంటే, కట్టడి చేసే నాథుడు లేక కన్నీటి పాలవుతూ, చివరికి కాటికి చేరిన, చేరుతున్న వ్యధలు ఎన్నెన్నో ఉన్నాయి.

వీటికి మూలం ఎక్కడిది అనాదిగా నారీమణులు అనేక రకాల ఆటుపోట్లను అధిగమిస్తూ అంతకంతకు ఎదిగే ప్రయత్నం చేస్తున్నా, ఏదో ఒక మూల, ఎక్కడో ఒక చోట, ఏదో ఒక ప్రాంతంలో, ఎవరికీ చెప్పని, చెప్పుకోలేని దురాగతాలు ఎదురవుతూనే ఉన్నాయి. దేనికోసం?! ఎందుకోసం ఈ దురాగతాలు?! ఆడది అబల కాదు సబల అని అంటున్న మాటలు కేవలం మూటగట్టి అటక ఎక్కిస్తున్నారే తప్ప ఆచరణలో చిత్తశుద్ధి లేదని చెప్పటంలో సందేహం లేదు.

ఇవన్నీ ఇలా ఉంచగా, కొంతమంది నారీమణులే తాము కష్టపడి ఎదిగే ప్రయత్నాలు చేయకపోగా, ఎదిగే నారీమణులపై పడి ఏడ్చి, కుట్రలకు పాల్పడి, అనవసరంగా అవమానించి, ఆసిడ్ పోస్తా అని బెదిరించి, జుట్టు పట్టుకుని లాగి కింద పడేసి తీవ్రంగా గాయపరిచి, లేనిపోని అక్రమ సంబంధాలు అంటగట్టి, అవకాశాలు ఇచ్చే వారికి ఫోన్ కాల్స్ చేసి ఉన్నవి లేనివి చెప్పి, ఏదో ఒకటి చేసి నాశనం చేసేద్దామని చూస్తున్నారు. ఏ?! మీకు కష్టం తెలియకపోతే, ఇంకొక స్త్రీ కష్టపడుతుంటే చూసి ఎందుకు ఓర్వలేరు?! ఇలాంటి కొంతమంది పనికిరాని నారీమణుల వల్ల సమాజం భ్రష్టు పట్టిపోతుంది. ఇవన్నీ అరికట్టే వారెవరు అని అబలలు ఎదురుచూస్తున్నారు.జీవితంలో ఎదగాలని ఆశతో ఎన్నో పోరాటాలు చేస్తున్న నేపథ్యంలో, ఒక నారీమని చేస్తున్న ప్రయత్నాన్ని మరో నారీమని దగ్గరుండి అనేక అవాంతరాలు సృష్టించడం జరిగాయి, జరుగుతున్నాయి. రంగం ఏదైనా, ఆడదానికి ఆడదే శత్రువు అన్న సూక్తి నిజం అవుతుంది. సహజంగా కళా రంగంలో అయితే ఇలాంటి దురదృష్టకర సంఘటనలు బొల్లెడు ఉన్నాయి. ఒక నారీమ నారీమణిని ఎంతలా దిగజారి అవమానిస్తారంటే - ఆ నారీమణి యొక్క శరీర ఆకృతి, రంగు, హావభావాలపై, ఆఖరికి అలంకరణ పై కూడా అనేక అపోహలు, అసత్యాలు, అన్యాయపు మాటలు తూలనాడి తమ వికృతానందాన్ని పొందడం కూడా, ఈ కళా రంగంలో చూడవలసి వస్తుంది. తమకు సాటి గానీ, సంబంధం కానీ లేకపోయినా, వారి ప్రస్తావన ఎక్కడా కూడా తేకపోయినప్పటికీ కూడా, సగటు స్త్రీ ఎదుగుదలను చూసి ఓర్వలేక అపనిందలు పాలు చేయడం, మగవారి కంటే ఎక్కువగా సగటి నారీమణియే అతియోత్సాహం చూపించటం అత్యంత బాధాకరం. ఇలాంటి పరిస్థితుల్లో నారీమణులకు న్యాయం జరగకపోగా, అన్యాయమే జరగడానికి అనేక అవకాశాలు ఇచ్చినట్లు అవుతున్నాయి. ఇందుకు ఉదాహరణగా చూసుకుంటే, నాటి జైత్వాన్ని కాడంబరీ కేసు విషయం కావచ్చు, నిన్న జరిగిన మాచవరం మహిళా పోలీసు ఆత్మహత్యాయత్నం కావచ్చు.

ఇలాంటి సంఘటనలకు మూలం నారీమణికి సరైనటువంటి ఆదరణ లేకపోవడం అని చెప్పాలి. రక్షించాల్సిన వారే భక్షకులుగా తయారవుతుంటే బాహ్య ప్రపంచంలో బావి భారత నారీమణులకు నేరమయ సంఘటనల నుంచి ఉపశమనం కలిగేది ఎన్నడు అనే సందేహం వ్యక్తం అవుతుంది. గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం నారీశక్తి కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తూ ఉండగానే, అనంతపురంలో ఇద్దరు నారీమణులు అత్యాచారం కాబడ్డారు.మరి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో-మరెన్నో జరుగుతున్నా, నారీమణులకు న్యాయం అనేది అందని ద్రాక్ష పండులా అవుతుందని చెప్పక తప్పడం లేదు. ఇప్పటికైనా సమాజ పోకడలకు అనుగుణంగా నారీమణులు నిస్వార్థపరులుగా ఉంటూ, న్యాయం చేయకపోయినా పర్వాలేదు, తమకు తామే అన్యాయం చేసుకుంటున్నామని ఆలోచన కలిగితే ఆసక్తులు అవుతారని, ఆ దిశగా అడుగులు వేయాలని ఆశిద్దాం.

-కృష్ణ సింధు
ప్రజాభూమి ప్రతినిధి,
కల్చరల్ & క్రైమ్

ప్రజాభూమి

## మద్యంపై 2 శాతం సెస్ విధించిన ప్రభుత్వం

నేటి నుంచి ప్రారంభం కానున్న కొత్త వైన్ షాపులు
రిహాబిలిటేషన్ సెస్ విధించిన ప్రభుత్వం
ఈ ఆదాయాన్ని డ్రగ్స్ నియంత్రణ, రిహాబిలిటేషన్ సెంటర్లకు వినియోగిస్తామని వెల్లడి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
నేటి నుంచి కొత్త వైన్ షాపులు ప్రారంభం కానున్నాయి. దీనికి ఒక రోజు ముందే రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యంపై 2 శాతం సెస్ విధిస్తున్నట్టు ప్రకటించింది. దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని డ్రగ్స్ నియంత్రణ, రిహాబిలిటేషన్ సెంటర్లకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. దీనికి తోడు, మద్యం కొనుగోళ్లలో చిల్లర సమస్య రాకుండా ప్రివిలేజ్ ఫీజు కింద ఎమ్మార్పీపై రూ. 10 మేర పెంచేలా ప్రభుత్వం సవరణ చేసింది. అంటే... మద్యం బాటిల్ ఎమ్మార్పీ ధర రూ. 150.50గా ఉంటే... దాన్ని రూ. 160 చేసేలా అదనపు ప్రివిలేజ్ ఫీజు ఉంటుంది. ఎమ్మార్పీ ధరల్లో చిల్లర సర్దుబాటు చేస్తూ, రౌండ్ ఫిగర్ ఉండేలా ఈ సవరణ చేశారు.

## మహారాష్ట్రలో నవంబర్ 20న పోలింగ్, ఝార్ఖండ్‌లో రెండు విడతలు

న్యూఢిల్లీ:మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు ప్రకటించింది. మహారాష్ట్రలో ఒకే దశలో, ఝార్ఖండ్‌లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మహారాష్ట్రలో నవంబర్ 20న, ఝార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న చేపట్టనున్నట్లు తెలిపారు.

**మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్**

అక్టోబర్ 22న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్, అక్టోబర్ 29 వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 4 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు, నవంబర్ 20న పోలింగ్, నవంబర్ 23న ఓట్ల లెక్కింపు

**ఝార్ఖండ్ ఎన్నికల షెడ్యూల్**

అక్టోబర్ 18న మొదటి దశ, అక్టోబర్ 22న రెండో దశ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్, అక్టోబర్ 25 వరకు మొదటి దశ, అక్టోబర్ 29 వరకు రెండో దశ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ, అక్టోబర్ 30 వరకు మొదటి దశ, నవంబర్ 1 వరకు రెండో దశ నామినేషన్ల ఉపసంహరణకు గడువు, నవంబర్ 13న మొదటి దశ, నవంబర్ 20న రెండో దశ పోలింగ్.

**నవంబర్ 23న ఓట్ల లెక్కింపు**

మహారాష్ట్రలో 288 నియోజకవర్గాలు ఉన్నాయి. 9.63 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 20.93 లక్షలమంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 1,00,186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఝార్ఖండ్‌లో 81 నియోజకవర్గాలు ఉండగా, 2.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 11.84 లక్షల మంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## ఎన్నికల్లో ఉచిత హామీలపై కేంద్రానికి, ఇసికి నోటీసులు

న్యూఢిల్లీ : ఎన్నికల సమయంలో ఇచ్చే ఉచిత హామీలపై సుప్రీంకోర్టు కేంద్రానికి, ఎన్నికల కమిషన్ (ఇసి)కి నోటీసులిచ్చింది. బెంగళూరు వాసి శశాంక్ జె.శ్రీధరా దాఖలు చేసిన తాజా పిటిషన్‌పై సిజెఐ డి.వై. చంద్రచూడ్, జస్టిస్ జె.బి. పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. తాజా పిటిషన్‌పై స్పందన తెలపాల్సిందిగా కేంద్రం, ఇసిలను ఆదేశించింది.ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా నిరోధించేలా సమర్థవంతమైన చర్యలు తీసుకునేలా ఇసిని ఆదేశించాలని న్యాయవాది శ్రీనివాసన్ పిటిషన్‌లో కోరారు. నియంత్రణలేని ఉచిత హామీలతో ప్రభుత్వ ఖజానాపై గణనీయమైన, లెక్కించలేని ఆర్థిక భారం పడుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఓట్లు పొందిన అనంతరం.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చేలా నిర్ధారించడానికి ఎలాంటి యంత్రాంగం లేదని తెలిపారు.న్యాయవాది, పిటిషన్‌దారు అశ్విని ఉపాధ్యారు తరపు సీనియర్ న్యాయవాది విజరు హన్సారియా ఈ అంశంపై అత్యవసర విచారణ కోరడంతో ..ఉచిత హామీలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌లన్నింటినీ విచారణ కోసం జాబితా చేసేందుకు సుప్రీంకోర్టు గతంలో ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్నికల కోసం ఉచిత హామీలను ప్రకటిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయ పార్టీల ధోరణి ప్రజాస్వామ్య విలువల మనుగడకు పెనుముప్పుగా పరిణమించడమే కాకుండా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని పిల్ పేర్కొంది. ఈ అనైతిక పద్ధతి అధికారంలో కొనసాగేందుకు ప్రభుత్వ ఖజానా నుండి ఓట్లరకు లంచాలు ఇవ్వడం లాంటిదని తెలిపింది. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఈ పద్ధతిని వ్యతిరేకించాలని స్పష్టం చేసింది. ఎన్నికల గుర్తులు (రిజర్వేషన్ మరియు కేటాయింపు) ఆర్డర్ 1968లో రాజకీయ పార్టీ ఎన్నికల ముందు ప్రభుత్వ ఖజానా నుండి అసంబద్ధమైన ఉచిత హామీలు చేయకూడదు అనే నిబంధనను చేర్చేలా ఇసిని ఆదేశించాలని కోరింది. ఈ హామీలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14తో సహా అనేక ఆర్టికల్‌లను ఉల్లంఘించినట్లు ప్రకటించాలని సుప్రీంకోర్టును కోరింది.

## జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రుల నియామకం

మొదటిపేజీ తరువాయి

కర్నూలు జిల్లా ఇన్ చార్జిగా, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను నంద్యాల జిల్లా ఇన్ చార్జిగా, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ ను అనంతపురం జిల్లా ఇన్ చార్జిగా, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను శ్రీ సత్యసాయి జిల్లా ఇన్ చార్జిగా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితను కడప జిల్లా ఇన్ చార్జిగా, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన రెడ్డిని అన్నమయ్య జిల్లా ఇన్ చార్జిగా, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను తిరుపతి ఇన్ చార్జిగా , రవాణ శాఖ మంత్రి మందపల్లి రాంప్రసాద్ రెడ్డి ని చిత్తూరు జిల్లా ఇన్ చార్జిగా నియమించారు.

శ్రీకాకుళం – కొండపల్లి శ్రీనివాస్
పార్వతీపురం మన్యం, కోనసీమ – అచ్చెన్నాయుడు
విజయనగరం – వంగలపూడి అనిత
విశాఖపట్నం -బాలవీరాంజనేయ స్వామి
అనకాపల్లి – కొల్లు రవీంద్ర
అల్లూరి సీతారామరాజు జిల్లా – గుమ్మడి సంధ్యారాణి
కాకినాడ – నారాయణ
కర్నూలు, తూర్పు గోదావరి జిల్లా – నిమ్మల రామానాయుడు
ఏలూరు జిల్లా – నాదెండ్ల మనోహర్
పశ్చిమ గోదావరి, పల్నాడు – గొట్టిపాటి రవికుమార్
ఎన్టీఆర్ జిల్లా – సత్యకుమార్
కృష్ణా జిల్లా – వాసంశెట్టి సుభాష్
గుంటూరు – కందుల దుర్గేష్
ప్రకాశం – ఆనం రామనారాయణరెడ్డి
నెల్లూరు – ఎన్ఎండీ ఫరూక్
నంద్యాల – పయ్యావుల కేశవ్,
సత్యసాయి, తిరుపతి – అనగాని సత్యప్రసాద్
అనంతపురం – టీజీ భరత్
సత్యసాయి జిల్లా – బాపట్ల – పార్థసారధి
కడప – సవిత
చిత్తూరు – రాంప్రసాద్ రెడ్డి
అన్నమయ్య – బీసీ జనార్ధన్ రెడ్డి

## రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

పనుల్లో పోలీసు యంత్రాంగం అంతా నిమగ్నమై ఉన్నప్పటికీ, అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో కొండలు కోనలు అనకుండా 200 కి.మి. పాటు వెంటాడి ఐదుగురు నిందితులను 48 గంటల్లోనే పట్టుకోవడం జరిగిందన్నారు. వీరిలో ఒక నిందితుడు 14 వ ఏట నుండే పలు రేప్ కేసులు, దొంగతనాల్లో ప్రమేయం ఉన్న నేరచరితుడని, అతని పై దాదాపు 37 కేసుల వరకూ నమోదు అయినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా బాపట్ల జిల్లాలో ఒక మహిళపై అత్యాచారం జరిపి హత్య చేసిన కేసుకు సంబంధించిన నిందితులను కూడా 42 గంటల్లో పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ రెండు కేసుల విషయంలో నిందితులకు తక్షణమే కఠిన శిక్షలు పడేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక కోర్టుకు అప్పగించి విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగ్గట్టుగా రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానానికి ఒక లేఖను కూడా వ్రాయడం జరుగుచున్నదని ఆమె తెలిపారు.

అదే విధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలను మరింత పటిష్టంగా అమలు పర్చాలనే లక్ష్యంతో రాష్ర వ్యాప్తంగా అన్ని ముఖ్యమైన కూడళ్లు, ప్రాంతాలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, ప్రభుత్వ, ప్రైవేటు వసతి గృహాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద సి.సి. కెమేరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

ప్రైవేటు సంస్థలు, ప్రాంగణాల్లో ఉండే సి.సి. కెమెరాలను పోలీస్ శాఖతో అనుసంధానం చేస్తే వెంటనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సి.సి. కెమేరాలు లేని చోట్ల డ్రోన్ల సహకారంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుచున్నదని, డ్రోన్లు కూడా లేని చోట మొబైల్ పోన్ నే ఆయుధంగా ఉపయోగిస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు రాష్ట్ర ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పోలీస్ వారి తక్షణ సహకారానికై 112 లేదా 100 కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. మహిళలు, చిన్నారులపై జరిగే అత్యాచారాలు, దాడులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా ఈ నెంబర్లకు చేయవచ్చని, అయితే ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అవసరమైతే వారికి భద్రత కూడా కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## టీడీపీ, కూటమి నాయకులకే సంపద సృష్టి

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:
చంద్రబాబు ఎన్నికల ముందు సంపద సృష్టి అని చెప్పారని, అంటే రాష్ట్రానికి సంపద సృష్టిస్తారని అందరూ అనుకున్నారని.. కానీ మద్యం పాలసీ, వైన్‌షాప్‌ల కేటాయింపు చూసిన తర్వాత, వాస్తవ పరిస్థితి అందరికీ అర్థమైందని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన సంపద సృష్టికి అర్థం.. కేవలం తెలుగుదేశం పార్టీతో పాటు, కూటమి నాయకులకు మాత్రమే సంపద సృష్టించడం అన్నట్లుగా తేలిందని ఆయన వెల్లడించారు. ఆ దిశలోనే 14వ తేదీ జరిగిన మద్యం షాప్‌ల కేటాయింపుల్లో అన్ని చోట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి ప్రజా ప్రతినిధులకు ఎక్కువ షాప్‌లు దక్కాయని గుర్తు చేశారు. 'రాష్ట్రంలో పెద్ద కుంభకోణం జరిగింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి, తెలుగుదేశం నాయకుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా మద్యం పాలసీ ఉంది. అందుకు అనుగుణంగానే వైన్‌షాప్‌ల కేటాయింపు కూడా జరిగింది' అని గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు.2019లో తాము అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 43 వేల బెల్టుషాప్‌లు రద్దు చేశామని, అలాగే 4500 వైన్‌షాప్‌లు ఉంటే, వాటిని 2900కి తగ్గించామని.. ఆ విధంగా పేద కుటుంబాలను రక్షించి, వారిని మద్యం బారి నుంచి కాపాడాలని చూశామని చెప్పారు.

నాడువాలంటీర్ల ద్వారా ఇంటింటికీ ప్రభుత్వ సేవలు అందిస్తే, ఇప్పుడు చంద్రబాబు ఇంటింటికీ మద్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని.. రానున్న రోజుల్లో వీధికో బెల్టు షాప్ ఉంటుందని, అలాగే ఇంటికే మద్యం సరఫరా మొదలుపెడతారని తెలిపారు. కీలకమైన విద్య, వైద్య రంగాలను పూర్తిగా పక్కన పెట్టేసి, వాటికి బదులు మద్యానికి అ«ధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆక్షేపించారు. అందుకే వెంటనే మద్యం పాలసీ రద్దు చేయాలని డిమాండ్ చేసిన మాజీ మంత్రి, ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకపోతే, ప్రజల పక్షాన పోరాడతామని ప్రకటించారు. మద్యంపై పేదప్రజలు కూడా తప్పకుండా తిరగబడతారని ఆయన అన్నారు.

## 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు భేటీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
సీఎం చంద్రబాబు నాయుడు ఈనెల 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేలతో సమావేశమైన చంద్రబాబు వారికి పలు అంశాలపై క్లాసులు ఇచ్చారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మద్యం, ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని.. ఎమ్మెల్యేలకు మరోసారి స్పష్టం చేయనున్నారు. ఇప్పటికే మద్యం షాపు యజమానులను బెదిరించిన.. పలువురు ఎమ్మెల్యేలకు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఉండాలని ఈ సమావేశంలో చర్చించనున్నారు. అలాగే త్వరలో రాష్ట్రంలో జరగబోయే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించి, ప్రస్తుత పరిస్థితులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి అడిగి తెలుసుకోనున్నారు. అలాగే దిశానిర్దేశం చేయనున్నారు. అలాగే పార్టీ వీక్‌గా ఉన్న ప్రాంతాల్లో పార్టీ బలోపేతంపై చర్చించనున్నట్లు తెలుస్తుంది.

## ఏనుగుల దాడిలో రైతు మరణం బాధాకరం :పవన్ కల్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,
పీలేరు
అన్నమయ్య జిల్లా పీలేరు సమీపంలోని బ ందార ్లప ల్లెలో. ఏనుగుల వల్ల రైతు దుర్మరణం చెందటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. ఏనుగుల సంచారం వల్ల రాజారెడ్డి అనే రైతు దుర్మరణం పాలైన ఘటనపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో నేడు చర్చించారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని అటవీ శాఖ అధికారులు పరామర్శించి భరోసా ఇవ్వాలని ఆదేశించారు.

మృతుని కుటుంబానికి అందాల్సిన నష్ట పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ అందించే కుంకీ ఏనుగులు వీలైనంత త్వరగా మన రాష్ట్రానికి వచ్చేలా చూడాలన్నారు.

పీలేరు సమీపంలోని బందార్లపల్లెలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది.. అటవీప్రాంతం నుంచి పంటపొలాల్లోకి దూసుకెళ్లిన ఏనుగులు గుంపు విధ్వంసం సృష్టించాయి.. దేవళంపేట, అయ్యావాండ్ల పల్లె, ఎర్రపాపిరెడ్డి పల్లెలో ఏనుగుల గుంపు పంటలకు తీవ్ర నష్టం కలిగించాయి.. వరి పంటను తొక్కి నాశనం చేశాయి ఏనుగులు.. ఇక, ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి చెందాడు.. పుంగనూరు నుండి పీలేరు వైపునకు వెళ్తున్న ఏనుగుల గుంపు.. పీలేరు సమీపంలో ఇందిరమ్మ కాలనీ వద్ద మామిడి తోటలోకి చొరబడ్డాయి.ఏకంగా 15 ఏనుగులు గుంపు మామితోటలను ధ్వంసం చేసింది..

అయితే, మామిడి తోపు యజమాని రాజారెడ్డిని ఏనుగులు తొక్కి చంపేశాయి. దీంతో, ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు పోలీసులు.. మరోవైపు ఏనుగుల గుంపు సృష్టించిన విధ్వంసంపై అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు రైతులు.. ఇక, ఆ ఏనుగులను తిరిగి అటవీ ప్రాంతంలోకి పంపించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించారు ఫారెస్ట్ అధికారులు. కాగా, ఇప్పటికే ఏనుగుల సమస్యపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టిసారించిన విషయం విదితమే.. దీనిపై ఏపీ-కర్ణాటక మధ్య ఒప్పందాలు కూడా జరిగాయి.

## టెక్నాలజీ వినియోగంలో ఎథిక్స్ పాటించాల్సిందే: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞాన వినియోగం విషయంలో నిబంధనలను రూపొందించాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అందుకోసం అంతర్జాతీయ సంస్థలు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ-2024 (WTSA 2024)ను దిల్లీలోని భారత్ మండపంలో ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించారు. అలాగే దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానయాన రంగానికి గ్లోబల్ కమ్యూనిటీ సమగ్రమైన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించినట్లే, డిజిటల్ ప్రపంచానికి కూడా నియమాలు, నిబంధనలు అవసరమని అన్నారు.'భారతదేశంలో 120 కోట్ల మొబైల్, 95 కోట్ల ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారు. ప్రపంచంలోనే 40 శాతానికి పైగా డిజిటల్ లావాదేవీలు భారతదేశంలో జరుగుతున్నాయి. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విజయవంతంగా నిర్మించడంలో భారతదేశం తన అనుభవాన్ని ఇతర దేశాలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. కేవలం పదేళ్లలోనే ఏర్పాటు చేసిన ఆప్టికల్ ఫైబర్- భూమి, చంద్రుని మధ్య దూరం కంటే ఎనిమిది రెట్లు ఎక్కువ. రెండు సంవత్సరాల క్రితం మొబైల్ కాంగ్రెస్ లోనే 5జీ సేవలను ప్రారంభించాం. దేశంలోని ప్రతి జిల్లాను 5జీ సేవలతో అనుసంధానం చేశాం. ఇప్పుడు ప్రపంచం లోనే రెండో అతిపెద్ద 5జీ మార్కెట్‌గా భారతదేశం అవతరించింది. ప్రస్తుతం 6జీ టెక్నాలజీ కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం.' అని మోదీ తెలిపారు.

**'మేడిన్ ఇండియా మొబైల్స్ అందించాలి'**

భారతదేశం గత దశాబ్దంలో దిగుమతిదారుడి నుంచి మొబైల్ ఫోన్స్ ఎగుమతిదారుగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. '2014లో దేశంలో రెండు మొబైల్ తయారీ యూనిట్లు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ఆ సంఖ్య 200పైకి చేరింది. ఇంతకుముందుకు విదేశాల నుంచి ఫోన్‌లను దిగుమతి చేస్తున్నాం. ప్రస్తుతం ఏకంగా ఆరు రెట్లు మొబైల్స్‌ను తయారు చేస్తున్నాం. చిప్‌లతో మాత్రమే ఆగిపోలేదు. ప్రపంచానికి మేడిన్ ఇండియా మొబైల్స్ అందిచడంలో నిమగ్న మై ఉన్నాం. సెమీ కండక్టర్స్ రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నాం. ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగాయి. సాంకేతికత వినియోగంపై అప్రమత్తంగా ఉండాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను మంచి కోసమే వినియోగించాలి' అని ప్రధాని మోదీ అన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిపై లుక్ అవుట్ నోటీసు ఉంది

మొదటిపేజీ తరువాయి

టీడీపీ ఆఫీసుపై దాడి కేసును ఏపీ సర్కార్ సీఐడీకి అప్పగించిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసును సాంకేతిక కారణాల నేపథ్యంలో ఇంకా మంగళగిరి పోలీసులే దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో వైసీపీ నేతలు దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం ఆరోపణలు ఉన్నాయి. ఈ ముగ్గురు నేతలు సోమవారం కూడా మంగళగిరి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. వీరి నుంచి పలు కీలక అంశాలపై సమాచారం రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నం చేశారు. టీడీపీ ఆఫీసుపై దాడి జరిగిన రోజు వీరంతా ఎక్కడ ఉన్నారు, ఎవరితో మాట్లాడారు. ఎక్కడక్కడా తిరిగారనే వివరాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పానుగంటి చైతన్య సోమవారం మంగళగిరి కోర్టులో లొంగిపోయారు. వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రధాన అనుచరుడైన పానుగంటి చైతన్య వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా ఉన్నారు. 2021 అక్టోబర్‌లో మంగళగిరిలోని టీడీపీ ఆఫీసుపై వైసీపీ నేతలు, కార్యకర్తలు దాడి చేశారు. <

కర్రలు, రాళ్లతో టీడీపీ కేంద్ర కార్యాలయంపై మూకుమ్మడి దాడి చేసి అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. పార్టీ ఆఫీసులోని సిబ్బందిపై దాడి చేశారు. ఈ దాడికి పానుగంటి చైతన్య కీలకంగా వ్యవహరించాలని ఆరోపణలు ఉన్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం రాగానే చైతన్య అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. నిన్న మంగళగిరి కోర్టులో లొంగిపోయారు.'మదనపల్లి ఫైల్స్ దగ్ధం కేసును సీఐడీ విచారిస్తోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను సీఐడీ విచారించాల్సి ఉంది. 6-7 కేసులు దీనికి ఇంటర్ లింక్ అయ్యి ఉన్నాయి.' అని డీజీపీ ద్వారకా తిరుమల రావు అన్నాయి.

## మద్యం గురించి జగన్ మాట్లాడటం సిగ్గుచేటు : మంత్రి బాల వీరాంజనేయస్వామి

ప్రజాభూమిప్రతినిధి,టంగుటూరు :



ప్రకాశం జిల్లాలో కురుస్తున్న వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈరోజు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ అన్సా రియాతో, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యపాన నిషేధంపై మాట తప్పి నాసిరకం మద్యంతో గత ముఖ్యమంత్రి జగన్ ప్రజల ప్రాణాలు తీశారు. జె బ్రాండ్ మద్యం తాగి గత 5 ఏళ్ళలో 20 – 40 ఏళ్ల వయసున్న వేలాది మంది చనిపోయారు, ఈ పాపం జగన్ దే. నాసిరకం మద్యం తాగి పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో వారం రోజుల వ్యవధిలో 20 మందికి పైగా చనిపోయారు. మద్యం మాఫియాతో పేదల ఒళ్లు, ఇల్లు గుల్ల చేసి జగన్ రెడ్డి, వైసీపీ నేతలు కోట్లు కొల్లగొట్టారు. మా ప్రభుత్వానికి ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యం, తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తాం అని మంత్రి అన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



## విజయవాడలో పైలెట్ ప్రాజెక్టుగా 6 కేటగిరీలకు ఋణ సదుపాయం బ్యాంకర్లు, యు సి డి సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఋణ సదుపాయం సులభతరం చేయండి: కమిషనర్ ధ్యాన చంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



నేషనల్ అర్బన్ లబ్లీ హుడ్ మిషన్ 2.0 ద్వారా కేంద్ర ప్రభుత్వం 6 క్యాటగిరి లో ఉన్న కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులకు ఋణ సదుపాయం కల్పించేందుకు పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం ను ఎంపిక చేసింది. అందులో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం విఎంసి ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలో ఉన్న మీటింగ్ హాల్ నందు టౌన్ లెవెల్ బ్యాంక్ మేనేజర్లతో, యు సి డి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా విజయవాడలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ లాగానే 6 కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయాలని. ఆ గ్రూపులో ట్రాన్స్పోర్ట్, కన్స్ట్రక్షన్, డొమెస్టిక్, వేస్ట్, కేర్ వర్కర్లతో విడివిడిగా గ్రూపులను ఏర్పాటు చేయాలని యుసిడి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలాగే యు సి డి సిబ్బంది ఏర్పాటు చేసిన గ్రూపులకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకర్లు సహకరించవలసిందిగా బ్యాంకర్లను కోరారు. గతంలో ఉన్న నేషనల్ అర్బన్ లైవ్లి హుడ్ మిషన్, ప్రధానమంత్రి స్వానిధి పథకం ద్వారా మంజూరు చేసిన లోన్ నిమిత్తం నగరంలోని ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న మొత్తం 4808 మంది వీధి విక్రయ దారులకు అర్హత కలిగిన వారికి మొదటి, రెండవ మరియు మూడవ ట్రెంచ్ ఋణాలను త్వరితగతిన మంజూరు చేయవలసిందిగా కమిషనర్ సమావేశానికి హాజరైన 19 బ్యాంక్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ ఋణాలు మంజూరు కొరకు ఫీల్డ్ స్టాఫ్ లైన ఆర్పీలు, సి ఓ లు, సోషల్ వర్కర్లు, సి డి వో లు, బ్యాంక్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు ఋణ సదుపాయం కల్పించేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రియాంక, 19 బ్యాంక్ కోఆర్డినేటర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి వెంకటేశ్వర్లు, యు సి డి సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

ప్రజా భూమి గాజువాక




టిడిపి శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో, పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుక ను ఆయన చిత్రపటానికి పూలమాల ను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ శాస్త్రవేత్తగా, భారతీయులు ముద్దుగా మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా గా, రక్షణ రంగంలో దిగుమతి చేసే చేసుకొనే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయి వరకు, శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన, అతి నిరాడంబరమైన జీవితం గడిపిన వ్యక్తి గా దేశానికి ఎనలేని సేవలందించిన వ్యక్తిగా కీర్తిని గడించిన శ్రీ అబ్దుల్ కలాం గారి సేవలు భారతదేశం ఉన్నంతవరకు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. అలాగే నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమం గాజువాక బీసీ విభాగం ఆధ్వర్యంలో బీసీ విభాగం అధ్యక్షులు తమిరె శివప్రసాదరావు ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, గాజువాక నియోజకవర్గ యువత అధ్యక్షులు బలగ బాలు నాయుడు, 65వ వార్డు టిడిపి ఇన్చార్జి బైపిల్లి గాంధీ, నక్క రాజారావు, మాధవరావు, మాడిస వెంకట్రావు, కూన వెంకట్రావు, సి హెచ్ పోలరావు, కోరికన చంద్రావు, వంశీకృష్ణ, వికాస్, తదితర యన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు ధరలు తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి


ప్రజా భూమి గాజువాక:



రాష్ట్రంలో రోజురోజుకీ భారీగా పెరిగిపోతున్న నిత్యావసరదారులు తగ్గించాలని సిపిఐ గాజువాక నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో ఈ మేరకు కొత్త గాజువాక మార్కెటు వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని నిత్యవసర సరుకులు ధరలు కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు టమాటా, మంచి నూనె ధరలు సలసల కాగుతున్నాయని, కాయగూరలు ధరలు మండుతున్నాయని సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు విలవిలా ఆడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిత్యవసర ధరలను అదుపు చేసేలా చేయకుండా దళారులను చేతిలోకి స్టాకు నిలవచేసి ధరల పెరుగుదలకు కారణం అవుతున్నాయి. వెంటనే ప్రభుత్వము నిత్యవసర సరుకులను రైతు బజారు డిపోల ద్వారా అందుబాటులోకి తీసుకురావాలని పండుగ సమయంలో పెరుగుతున్న ధరలకు ప్రభుత్వమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెటి పోలయ్య, కెంగువ అచ్యుత్ రావు, ఏ. విష్ణు, పి. దుర్గారావు, మహిళా నాయకురాలు కె. వనజాక్షి, పి. పద్మ, పప్పు అప్పారావు, ముత్తప్పారావు, మురళి, శేఖర్, దేవుడు, తదితరులు పాల్గొన్నారు

## సీజీఎం వినతిపత్రం అందజేసిన వెన్నెల అప్పారావు

ప్రజా భూమి గాజువాక



అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన .ఎన్ టి.పి.సి. స్టేట్ హెూల్డర్స్ మీటింగ్ లో పరవాడ వెన్నెలపాలెం గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు ఉపాధి, ఉగ్యోగాలు గ్రామఅభివృద్ధికి సహకరించలని ఎన్ టి.పి.సి .సీజీఎం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ విషయంపై సీజీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు ఇతర గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు

## వరల్డ్ రికార్డుకు పాల్గొనాలంటూ సాయిరాంకి ఆహ్వానం

ప్రజా భూమి గాజువాక:



అంతర్జాతీయ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ కళావేదిక స్వయక్త ఆధ్వర్యంలో డా.కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో ఈ నెల అక్టోబర్ 19,20 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బుద్దాల కన్వెన్షన్స్ హాలునందు 24 గంటల పాటు నిర్విరామంగా జరిగే ప్రపంచ తెలుగు సాహిత్య కళ జాతర వరల్డ్ రికార్డులో పాల్గొనుటకు కవి, రచయిత, గాయకులు, సామాజికవేత్త ఎం.ఎస్. ఎస్. సాయిరాం కి ఆహ్వానం అందినది. పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేయుచున్నారు. గతంలో ఈయన అనేక సామాజిక రచనలు, చేయడం జరిగినది. వివిధ సాహితీ ప్రక్రియలలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్. హారిక, డాక్టర్. జయశ్రీ కరిష్మా అప్తాల్మిక్ ఆఫీసర్ ఆర్.వెంకట్రావు సీనియర్ అసిస్టెంట్ ఆనంద కుమార్, వైద్య సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## కృష్ణమ్మ ఒడ్డున కనువిందు చేసేలా.. డ్రోన్ షో

### - రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లపై కలెక్టర్ సృజన కసరత్తు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఈ నెల 22వ తేదీన కృష్ణానది తీరంలో నిర్వహించే భారీస్థాయి డ్రోన్‌షోకు చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22, 23 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్-2024ను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం కృష్ణమ్మ ఒడ్డున డ్రోన్‌షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. వీటికి చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ సృజన మంగళవారం పున్నమి ఘాట్ బబ్బూరి గ్రౌండ్స్‌ను సందర్శించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. డ్రోన్ షో, లేజర్ లైట్ అండ్ సౌండ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించేలా వీఐపీ గ్యాలరీ, పబ్లిక్ గ్యాలరీ.. ఇలా వివిధ గ్యాలరీల ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చారు. డ్రోన్ సదస్సు వేదిక అయిన మంగళగిరి సీకే కన్వెన్షన్ నుంచి బబ్బూరి గ్రౌండ్‌కు డెలిగేట్స్‌ను తీసుకురావడం, వాహనాల పార్కింగ్, వివిధ వేదికల ఏర్పాటు తదితరాలపై చర్చించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌతమి శాలి పాల్గొన్నారు.

## సహకారబ్యాంకు సీఈవో ఇచ్చిన సర్క్యులర్ తక్షణమే ఉపసంహరించుకోవాలి

### - అవసరమైతే సమ్మెకు సిద్ధపడతామని హెచ్చరిక ఉద్యోగుల తొలగింపు ఆపేవరకు సహాయ నిరాకరణ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఏపీ స్టేట్ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విస్తృత సమావేశం కాకినాడ జిల్లా అధ్యక్షులు కడగల ఆదినారాయణ అధ్యక్షతన కాకినాడ ఆర్టీవో రోడ్డునందు గల సహకార రంగ ఉద్యోగుల భవనంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్యా, రాష్ట్ర కోశాధికారి పెంకె సత్యన్నారాయణ హాజరై మాట్లాడుతూ,జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో ఏడో తేదీని ఇచ్చిన సర్క్యులర్లో 2019 తర్వాత సహకార ఉద్యోగులగా నియమింపబడిన వారిని తొలగించాలని, 60 సంవత్సరాల వయసు పూర్తీ అయిన వారిని తొలగించి, కోర్టు అనుమతిలేని వారు పొందిన జీతాలను తిరిగి చెల్లించాలని ఇచ్చిన ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో నిరవధిక సమ్మెకు సిద్ధపడతామని హెచ్చరించారు. 15వతేది నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, అధికారులు పెట్టె జూమ్ మీటింగులు, ఆన్ లైన్ వీడియో కాన్ఫరెన్స్ లను భహిష్కరిస్తున్నట్లు కార్యాచరణ ప్రకటించారు. 21వతేది కాకినాడ డిసిసిబి బ్యాంకు వద్దకు ఉద్యోగులందరూ హాజరయ్యి సర్కిలర్ కి వ్యతిరేకంగా జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, కోనసీమ జిల్లా అధ్యక్షులు వై.రామచంద్రరావు, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరసరాజు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కెవివి సత్యనారాయణ ఉమ్మడి గోదావరి జిల్లాల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో మరియు మండల,డివిజన్, జిల్లా స్థాయిలో సైక్లోన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా కలెక్టరేట్ సైక్లోన్ కంట్రోల్ రూమ్ నెంబర్: 0877-2236007

### జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి



బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం వల్ల తిరుపతి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు ప్రయాణాలు చేయవద్దని, కాజ్వేల పై నీరు ప్రవహిస్తున్న సందర్భంలో పొరపాటున కూడా దాటరాదనీ, జిల్లా యంత్రాంగం అంతా కూడా ఎటువంటి ఆస్తి నష్టం, మానవ, పశు ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టి ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలుపుతూ జిల్లా కేంద్రంలో, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేసామని, సంబంధిత అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో పర్యటించి డ్రెయిన్లు ఎక్కడైనా బ్లాక్ అయిన వాటిని క్లియర్ చేయడం, ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని, కోస్తా తీర ప్రాంతాల్లో మత్స్యకారులను అప్రమత్తం చేసి సముద్రంలోకి వేటకు వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. అధికారులందరూ 24/7 వారి ప్రధాన కార్యస్థానం నందు అందుబాటులో ఉండాలని తెలిపారు. రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి అప్రమత్తం చేయాలని సూచించారు. కోస్తా తీర ప్రాంతాలైన గూడూరు డివిజన్ కోట, చిల్లకూరు, వాకాడు మండలాలు, సూళ్లూరుపేట డివిజన్ నందు తడ తదితర మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామని, నిత్యావసర సరుకులు తగినంత అందుబాటులో అన్ని మండలాలలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.
చెరువులు, కాలువల వెంబడి అధికారులు పర్యటించి కరకట్టలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.ఎస్డిఆర్ఎఫ్ బృందాలను గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు అందుబాటులో ఉంచామని తెలిపారు.కాజ్ వే లపై నీరు ప్రవహిస్తుంటే దాటడానికి అనుమతించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీస్, ఆర్ అండ్ బి పంచాయితీ రాజ్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎలాంటి విపత్తును అయినా ఎదుర్కునేందుకు అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని, భారీ వర్షాల నేపథ్యం లో తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో మరియు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో సైక్లోన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ఏదైనా సహాయం, సమాచారం కోసం క్రింది నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

కలెక్టరేట్ తుఫాను కంట్రోల్ రూమ్ నెంబర్: 0877-2236007
గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8624252807
సూళ్లూరుపేట ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8623295345
తిరుపతి ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 7032157040
శ్రీకాళహస్తి ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 9966524952

## నేడు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు

### జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి,



అక్టోబర్ 16వ తేది (నేడు) బుధవారం తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మరియు వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు అక్టోబర్ 16న (నేడు) బుధవారం సెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

## న్నదానం చేయటం మహా భాగ్యం శ్రీ ప్రతాప్ స్వామీజీ

ప్రజా భూమి, తిరుపతి రూరల్



పెరటాసి మాసం సందర్భంగా కలియుగ వైకుంఠ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం కొరకు తిరుమలకి కాలినడకన భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. మంగళవారం తమిళనాడు రాష్ట్రం చెన్నై నుండి వచ్చే భక్తులకి పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ఆశీస్సులతో ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం శ్రీ పద్మావతి అమ్మ కొలువున్న తిరుచానూరులో కె. ఎస్. ఆర్ కల్యాణ మండపంలో గోవింద మాలలతో వచ్చిన భక్తులకు మధ్యాహ్నం భోజనం మరియు రాత్రికి అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిటిలో కన్నా అన్నదానం చాలా గొప్పదని ముఖ్యంగా గోవింద భక్తులకు అన్నదానం చేయడం గోవిందునికి సేవ చేయడం చాలా మహాభాగ్యమని తెలియపరిచారు.

## చిరస్మరనీయుడు అబ్దుల్ కలాం - ఒమ్మి రఘురామ్ వివేకానందలో కలాం జయంతి వేడుకలు

ప్రజా భూమి జగ్గంపేట



భారత దేశ చరిత్రలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని వివేకానంద విద్యాసంస్థల ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ డా. ఒమ్మి రఘురామ్ అన్నారు.ఈ రోజు అబ్దుల్ కలాం గారి జయంతి పురస్కరించుకొని విద్యాసంస్థలలో జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరు ఉత్తమ భవిష్యత్‌ను పొందేందుకు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు తగు కృషి చేయాలని పిలుపునిచ్చిన స్ఫూర్తి ప్రధాత కాలం అన్నారు. పేదరికం అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఏమాత్రం ఆటంకం కాదనేందుకు కలాం జీవితమే ఉత్తమ నిదర్శనమన్నారు. మిసైల్ మ్యాన్‌గా పిలవబడే కలాం క్షిపణి వాహన ప్రయోగ సాంకేతికకు చేసిన కృషి గొప్పదన్నారు. పేపర్ బాయ్ నుంచి రాష్ట్రపతిగా ఎదిగి ఎందరికో ఆయన ఆదర్శంగా నిలిచారని, యువత కలాంను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.వివేకానంద తరువాత యువతను ఆస్థాయిలో ప్రభావితం చేసిన మహనీయుడు కలాం అన్నారు.నిరాడంబర జీవితం,నీతి నిజాయితీలే ఆయన ఆస్థి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయన నిబద్ధత గల వెలకట్టలేనిదని చివరి శ్వాస వరకు బోధిస్తూనే అశువులు బాసారని కొనియాడారు. ఈ వేడుకలలో వివేకానంద సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ. పి.జె.అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు.

ప్రజాభూమి,టి.నరసాపురం



స్థానిక విజన్ యు.పి స్కూల్ నందు మంగళవారం భారత 11వ రాష్ట్రపతి, భారతరత్న, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా పద్మభూషణ్ పద్మవిభూషణ్ డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు ( ప్రపంచ విద్యార్థుల దినోత్సవ వేడుకలు)పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా తమ ప్రజలను, తమ దేశాన్ని మర్చిపోకుండా మాతృభూమి అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులలో కలాం ముఖ్యులు. విద్యార్థుల పట్ల ఆయనకు ఉన్న ప్రేమకు చిహ్నంగా ఆయన పుట్టిన రోజును ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించండి అని చెప్పిన గొప్ప వ్యక్తి కలాం . మే నెల 26వ తేదీన కలాం స్విట్జర్లాండ్ దేశాన్ని పర్యటించిన కారణంగా ఆ దేశ ప్రజలు ఆ రోజును ఆ దేశపు జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. సాధించాలనే ఆశయం దృఢంగా ఉంటే ఏదీ అసాధ్యం కాదన్న కలాం స్ఫూర్తితో ముందుకు సాగడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి. ఆయనను నేటి యువత, విద్యార్థుల అందరూ ఆదర్శంగా తీసుకో వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు మహనీయుడు అబ్దుల్ కలాం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయ బడ్డాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు విజయలక్ష్మి, సులోచన, వరలక్ష్మి, ప్రియాంక, జ్యోతి, అనూష, ప్రశాంతి, రమ్యశ్రీ, నక్షత్ర, సుమలత, మధులత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రావి ఆకుపై 'రతన్ టాటా'కు ఘన నివాళి

ప్రజాభూమి, కామవరపుకోట





ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడులో 9వ తరగతి చదువుచున్న విద్యార్థిని "మధ్యాహ్నపు ధనలక్ష్మి " లీఫ్ కటింగ్ ఆర్ట్ ద్వారా రావి ఆకుపై ప్రముఖ టాటా సంస్థ అధినేత "రతన్ టాటా" చిత్రం చిత్రించి ఘన నివాళి అర్పించారు. ప్రతి ఒక్కరూ ఆగిపోయిన చిత్రీకరించడం నేర్చుకోవాలని తెలుగు పద్యాలు బిరుదు గడ్డ నాగేశ్వరావు అన్నారు. ఇప్పటికే ఈ నైపుణ్యంలో పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఆయా సందర్భాలలో రావి ఆకుల పైన ప్రతి ఒక్కరు కి అర్థమయ్యే రీతిలో చిత్రీకరించడం అభినందనీయం అని నాగేశ్వరావు మాస్టారు అన్నారు .

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి






ప్రజాభూమి, వి.ఆర్.పురం

సరదా కోసం డ్రగ్స్ అలవాటు చేసుకొని, వాటికి బానిసలై ఎంతో మంది స్టూడెంట్స్ తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని, కావున విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి వారి జీవితాలకు చక్కని బాటలు వేసుకోవాలని, ఎస్ఐ సంతోష్ కుమార్ స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులకు హితవుపలికారు. మంగళవారం ఎస్ఐ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సంకల్పం అనే కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే ఆ సమాజం తిరోగమనంలో పయనిస్తోందని, అలాంటి చోట సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తూ పకడ్బందీగా అరికట్టాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం నానాటికీ అధికమవుతున్నట్లు పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని, దేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక చోట పెద్దయెత్తున మత్తుపదార్థాలు పట్టుబడటం పరిపాటిగా మారిందని, ఇది చాలా ఆందోళన కలిగించే విషయం, ఒకప్పుడు పట్టణాలు నగరాలకే పరిమితమైన మత్తుపదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకూ పాకుతుందని, అందుకే విద్యార్థులు ఈ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

కూనవరం మండలంలోని మత్యకారుల బజారులో, విఆర్ పురం బీసీ కాలనీకి చెందిన పాస్టర్ యేసు రత్నం, సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. విఆర్ పురం సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, పాస్టర్ యేసు రత్నం, కూనవరం సీనియర్ నాయకులు నాగరాజు, తాలూరి శ్రీను చేతుల మీదుగా బాధితులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదలకు సర్వం కోల్పోయిన మత్యాకారుల బజార్లోని గ్రామస్తులు వరదలకు చాలా ఇబ్బందులు పడ్డారని, పనులు లేక కష్టాలు పడుతున్న వారిని చూసి వారికి చిన్న సహాయం చేయటం జరిగిందని వారు అన్నారు. కలిసికట్టుగా ఉండి శ్వాసత పరిష్కారానికి కలిసి పోరాడదాం అని, ప్రభుత్వాలు ఎన్ని మారిన మన జీవితాలు మారవని, పోరాటాలతోనే మనం సాధించుకోగలుగుతామని, పోలవరానికి త్యాగం చేస్తున్న మనకు ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని, ఏదైనా పోరాటాల ద్వారా సాధించుకోగలుగుతామని అన్నారు. పాస్టర్ యేసు రత్నం మాట్లాడుతూ వరదల సమయంలో మీరు పడ్డ బాధలు వర్ణనాతీతం అని అందుకే దేవుని ప్రేమను బట్టి ఈ చిన్న సహాయం చేస్తున్నానని, దేవుని దయ ఉంటే ఇంకా చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల సిపిఎం సీనియర్ నాయకులు షణ్ముఖరావు, విఆర్ పురం నాయకులు సిహెచ్ సుబ్బారావు తదితర నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.

ప్రజాభూమి,ఏలూరు.

మాజీ రాష్ట్రపతి, భారతరత్న, అణుశాస్త్ర పితామహుడు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు, ఎంపీ కార్యాలయం సిబ్బంది అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేశం కోసం, ప్రజల కోసం, విద్యార్థుల కోసం జీవితాంతం శ్రమించిన మహనీయుడు కలాం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిల్లీ నుంచి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యా, విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఎనలేని సేవలందించిన కలాం చిరస్మరణీయులని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కీర్తించారు.సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన రాష్ట్రపతి పదవి అలంకరించిన మహోన్నతమైన వ్యక్తి అబ్దుల్ కలాంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు..కార్యక్రమంలో కూటమి



నాయకులు కాట్రు బాలకృష్ణ, వీర్ల ప్రతాప్, మల్లిపూడి రాజు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

ప్రజాభూమి, గొల్లప్రోలు



భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని గొల్లప్రోలు లో మంగళవారం స్వచ్ఛ గొల్లప్రోలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ నగర్ లోని స్వామి వివేకానంద జ్ఞాన మందిరంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి స్వచ్ఛ గొల్లప్రోలు సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కలాం సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద జ్ఞాన మందిరం వ్యవస్థాపకులు పడాల కన్నారావు, మాజీ ఎంపీపీ వర్ధనపు వీర్రాజు, స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొశిరెడ్డి రాజా, సభ్యులు కొమ్ము సత్యనారాయణ, చోడపునీడి పుల్లపరాజు, మలిరెడ్డి సత్యనారాయణ, కర్రి కొండలరావు, కీర్తి ఆదినారాయణ, దాడి పద్మనాభం, భారతాల శేషారావు, దర్శిపూడి విశ్వేశరరావు, పడాల బాలరాజు, బోడకుర్తి మహేష్, పెదిరెడ్ల వెంకట్రాజు, మైనం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో భోజనాలు

## నేడు డొక్కా సీతమ్మ క్యాంటీన్ కు ఆర్థిక సహాయం చేసిన రాజమండ్రి చెందిన వైష్ణవి కన్సల్టెన్సీ అయినటువంటి జి. మాణిక్యాలరావు

ప్రజాభూమి, జగ్గంపేట



నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. నేడు ఈ ఉచిత క్యాంటీన్ కు రాజమండ్రి కు చెందిన వైష్ణవి కన్సల్టెన్సీ జి. మాణిక్యాలరావు ఆర్థిక సహాయం అందించారు .ఈ కార్యక్రమంలో చ మాణిక్యాలరావు గారు,సూరంపాలెం బాలు , రాజు నాయుడు ,ఇమ్రాన్ ఖాన్,రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, రామవరం వేణుగోపాల్ గారు,ఇనుగంటి ఓంకార్, జట్ల వీరభద్ర, స్వామి కాట్రావులపల్లి గ్రామం చెందిన బుజ్జి మల్లెపల్లి గ్రామానికి చెందిన వీరబాబు, జనసైనికులు పాల్గొన్నారు.

# బైకు దొంగను అరెస్ట్ చేసిన జగ్గంపేట పోలీసులు

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేటలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సోమవారం ఉదయం సిడి డీలక్స్ బండిని దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు జగంపేట ఎస్ఐ టి.రఘునాథరావు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజ్ పరిశీలించగా ఆత్రేయపురం మండలంలోని వెలిచేరు గ్రామానికి చెందిన తుపూకుల రామదాసు అనే వ్యక్తిగా గుర్తించారు. అతడి కోసం దర్యాప్తు చేపట్టిన పోలీసులు జగ్గంపేట నుంచి గోకవరం రోడ్డు వైపు వెళ్తున్నట్లు సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించారు. దీంతో అతడు దొంగిలిచ్చిన బైక్పై తిరుగుతుండగా మంగళవారం ఉదయం అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి బైకును స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పట్టినట్లు ఎస్సై తెలిపారు..

# కత్తులగూడెం నందు హజ్ రత్ మహబూబ్ సుబ్ హని వారి 39వ గంధోత్సవము

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం కత్తులగూడెం నందు హజ్ రత్ మహబూబ్ సుబ్ హని వారి 39వ గంధోత్సవము మహబూబ్ సుబ్ హని ఝుండా కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ సబ్ హాని ఝుండా గంధోత్సవము అతి వైభవముగా ఈ సంవత్సరము జరపబడుతుందని,ఈ కార్యక్రమంలో హిందూ మహమ్మదీయ భక్తులందరూ ఝుండా వద్ద జరుగు ఖురాన్ ఖానీ, ఫాతెహాఖానీ మొదలగు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని తమ సహాయ సహకారములతో అందజేయుచూ జగత్ ప్రసిద్ధి చెందిన హజ్రత్ పీరానే పీర్ దస్తగీర్ అబ్దుల్ ఖాదర్ జిలానీవారి గంధోత్సవము జయప్రదం చేశారని తెలిపారు.గత 38 సంవత్సరములవలెనే ఈ సంవత్సరము కూడా మహబూబ్ సుబహాని ఝుండా గంధోత్సవము కన్నుల పండుగగా అత్యంత ఘనంగా జరిగిందని అన్నారు.గత 38 సంవత్సరముల నుండి" గంధోత్సవమూ మహత్తరమైన రీతిలో జరుగటానికి తమ అమూల్య సహాయ సహకారములు అందిస్తూ వస్తున్న యావన్మంది భక్తులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తమను సన్మార్గంలో నడిపించే వక్తలు,జనాబ్ మౌలానా మహమ్మద్ ముస్లిం రజా ఇమాం–జామియా మస్జిద్, జనాబ్ యం.డి.ఇజార్ అగ్రిఫ్ ఇమాం– మస్జిద్–ఎ–నూర్,జనాబ్ హాఫిజ్ మహమ్మద్ ఫర్హాన్ అహ్మద్ ఫైజీ ఇమాం– మస్జిద్–ఎ–రహ్మత్, మహబూబ్ సుబ్ హని ఝుండా కమిటీ సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్డుకు భూమి పూజ



ప్రజాభూమి, వీ.ఆర్.పురం

మండలంలోని పెద్ద మట్టపల్లి పంచాయతీలో గల ఉమ్మడివరం మెయిన్ రోడ్డు నుంచి తమ్మాయిపేట గ్రామం వరకు సిసి రోడ్డు పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 20 లక్షలుతో రహదారి మంజూరు అవటంతో మంగళవారం సర్పంచ్ వెట్టి లక్ష్మి ఎన్ ఆర్ జి ఈ ఎస్ ఏ పీవో, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, చేతుల మీదుగా టెంకాయ కొట్టి భూమి పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రహదారి వెంబడి రైతులు ప్రజలు నిత్యం తిరుగుతుంటారు, పూర్తిగా రహదారి పాడైపోవడంతో రైతులకు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందని, ఆసుపత్రులకు వెళ్లాలన్న మండలానికి ఎరువులు తెచ్చుకోవాలన్నా, నిత్యవసర సరుకులకు వెళ్లాలన్నా ఇబ్బందికరంగా ఉందని, ఆటోలు కూడా తిరగలేని పరిస్థితి ఏర్పడిందని, అది గమనించిన సర్పంచ్ ఉపాధి హామీ పథకం నుండి 20 లక్షలు రూపాయలతో రోడ్డు నిర్మాణం మొదలు పెడుతున్నామని ఇది రైతులకు ప్రజలకు బాగుంటుందని ప్రజలు వాహనదారులు రైతులు ఇబ్బందులు తొలుగుతాయని, రైతులు తమ పొలాలు పనులకు వెళ్లడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆమె అన్నారు.. కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రకాష్ రావు, ఎన్ ఆర్ జి ఈఎస్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ గా యసరపు సరస్వతి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



వి ఆర్ పురం మండల నూతన తాసిల్దార్ గా యసరపు సరస్వతి మంగళవారం పదవీ బాధ్యతలను చేపట్టారు. గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా, గోకవరం మండలంలో తహసీల్దార్ గా బాధ్యతలు నిర్వర్తించి, విధి నిర్వహణలో భాగంగా బదిలీపై వి ఆర్ పురం మండల తహసీల్దార్ గా వచ్చానని నూతన తహసిల్దార్ యసరపు సరస్వతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధులు నిర్వహించడంలో ఎటువంటి సందేహం లేదని, విధులను సక్రమంగా నివర్తించటం నా బాధ్యతని తెలియజేశారు. తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్ కు స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేశారు. తమ సహాయ సహకారాలు, అన్ని విధాల అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు.

# ఘనంగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

## అబ్దుల్ కలాం సేవలను కొనియాడిన కొత్త కొండబాబు

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట గ్రామీణ గ్రంధాలయం ఆవరణలో గ్రంథాలయ అధికారి కె ఉదయ భాస్కరరావు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు ముఖ్య అతిథిగా హాజరై ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఏపి.జె. అబ్దుల్ కలామ్ 1931 అక్టోబరు 15 జన్మించారని భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందాడు. ఆయన దేశ రక్షణ కోసం క్షిపణి తయారు చేయడంలో శాస్త్రవేత్తగా పని చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సలాది వెంకటేశ్వరరావు, చంద్రమౌళి వెంకట శాస్త్రి, బల్లనాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

కాకినాడ

## రాచపల్లి గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు నందిస్తా

### ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




ప్రజా భూమి ప్రతిపాడు

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14 తేది నుండి 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ – పంచాయితీ వారోత్స వాలు లో భాగంగా మంగళవారం ప్రత్తి పాడు మండలం రాచపల్లి గ్రామంలో అభి వృద్ధి పనులకు (సి సి రోడ్ నిర్మాణం) ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ తనకు ఘన స్వాగతం పలికిన రాచపల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పట్టణ అభివృద్ధికి ప్రతి అధికారి కృషి చేయాలి...

### నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయితి నందు చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన నగర పంచాయతీ కార్యాలపు సిబ్బందికి గ్రామ వార్డ్ సెక్రటరీలకు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ ఏలేశ్వరం పట్టణ అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రజల యొక్క ఇబ్బందులను తెలుసుకొని డ్రెయిన్లు, రోడ్లు వీధి దీపాలు వాటియొక్క రిపేర్లు 10 దినములలో పరిష్కరించాలని సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ అలమండ చలమయ్య టిపిఓ జెడి. అనంద్ ఏ.ఈ అనుష సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్ రాజా పాల్గొన్నారు

## చేతుల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

మంచి ఆరోగ్యాన్ని పొందడంలో చేతుల పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర ఐడిఎ కన్వీనర్

డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ మరియు కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో చేతుల పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజల శ్రేయస్సు కోసం చేతుల పరిశుభ్రతను అలవాటుగా మార్చడం కోసం 2008 నుండి ప్రతి ఏటా అక్టోబర్ 15న చేతుల పరిశుభ్రత దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. సబ్బుతో చేతులను కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవ లక్ష్యమని అన్నారు. వ్యాధులను నివారించడానికి, ఇన్ఫెక్షన్ ల నుండి ప్రాణాలను రక్షించడానికి చేతుల పరిశుభ్రత ముఖ్యమన్నారు. చేతుల పరిశుభ్రతతో అతిసారం, న్యూమోనియా వంటి వ్యాధులను నివారించవచ్చని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఎస్ శ్రీ నగేష్, చింతపల్లి సుబ్బారావు ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలామ్ కు ఘన నివాళి.




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో విశేష కృషి చేసిన మహనీయుడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలామ్ అని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు కాకినాడ టౌన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా కాకినాడ రూరల్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మునసల వీరబాబు అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 875 పేదలకు చికెన్ బిర్యానీ అందించారు. ఈ కార్యక్రమానికి అండగా ఉన్న సుదర్శన్ అప్పారావు బుజ్జి,తదితరులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా జగదీష్ మద్దాల అన్నపూర్ణమ్మ జోసెఫ్ పవన్ ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య వ్రతాలు



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ పట్టణంలో ఉన్న రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద బాబా పుణ్య తిధి నవరాత్రుల మహెూత్సవంలో భాగంగా సత్య వ్రతాలు మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పి. ఉదయ భాస్కర్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల బాటు బాబా పుణ్య తిధి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పంచామృతాభిషేకాలు, సాయంత్రం 6 గంటలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ సౌజన్యంతో భక్తులకు పూజ మేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శర్మ, కాజులూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారత క్షిపణి పితామహుడుమాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

శాస్త్ర, సాంకేతిక రంగాలను నూతన శిఖరాలకు తీసుకువెళ్లి భారత కీర్తిని అంతరిక్ష స్థాయిలో నిలిపిన గొప్ప వ్యక్తి భారత క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం అని మాజీ సైనికోద్యోగి ఎస్. శ్రీ నగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1931 అక్టోబర్ 15న అబ్దుల్ కలాం జన్మించారని అన్నారు. భారతదేశ రక్షణ, అంతరిక్ష పరిశోధనలపై తనదైన ముద్ర వేశారని అన్నారు. పద్మభూషణ్, పద్మ విభూషణ్, భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాలను అందుకున్న కళా%శీ%ను యువత ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ నగేష్ కోరారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి శాస్త్ర వేత్త భారతరత్న డా. అబ్దుల్ కలాం 93వ జన్మదిన వేడుకలు

### నివాళులర్పించిన కొండేపూడి శంకర్రావు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం దంగేటి సత్యనారాయణ మూర్తి అండ్ సన్ పెట్రోల్ బంక్ ఆవరణలో అతి వైభవంగా సారా శేఖర్, కొండేపూడి శంకర్రావు ఆద్వర్యంలో మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త డాక్టర్ భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం 93వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొండేపూడి శంకర్రావు సారా శేఖరు డాక్టర్ సూర్యనారాయణ పాల్గొని అబ్దుల్ కలాం యొక్క విశేషత విద్యాధులకు ఉపదేశించారు

ముందుగా కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ కలాం చేసిన సేవలను తెలియజేస్తూ చిన్నప్పుడు



అనేక కష్టాలు పడి చదువు రామేశ్వరం లో ముగించిన తరువాత తిరిచ్చిలో భౌతిక శాస్త్రాన్ని ముఖ్యంగా తీసుకుని డిగ్రీ పూర్తి చేసి, మద్రాసులో మద్రాసు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసారు. మిసైల్‌మేన్‌గా పేరుపొందారు. క్షిపణి రంగంలో అనేక ప్రయోగాలు చేసి మన దేశానికి తన సేవలనందించారు. భారతదేశ 11వ రాష్ట్ర పతిగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడి ప్రజల రాష్ట్ర పతి గా పేరు పొందిన గొప్ప వ్యక్తి శక్తి. చదువుతోనే ఏదైనా సాధించగలం అనే ఉద్దేశ్యంతో వారు విద్యార్థులకు విద్యను బోధించడమలోనే తృప్తి చెందారు. వారి ఆశయానికి తగ్గట్టుగా షిల్లాంగ్ లో విద్యార్థులకు లెక్చర్ ఇస్తూ 83 వ ఏట తుది శ్వాస విడిచారు. భారత రత్న బిరుదు తో మన దేశం వారిని గౌరవించింది. కొండేపూడి శంకర్రావు, డా సూర్య నారాయణ మాట్లాడుతూ కలాం విగ్రహాన్ని కట్టించిన శేఖర్ గారిని కొనియాడి దాతల సాయంతో డొక్కా సీతమ్మ విగ్రహాన్ని కూడా కట్టించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హాజరైన భారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ఇవ్వడం జరిగింది.

## వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం.

### కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న ఐదు రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు భారీ వర్షాలు,వరదలు సంభవించవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో వర్షాల పట్ల జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో కాకినాడ కలెక్టరేట్లో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. వర్షాలు కారణంగా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ -1800 425-3077. సమాచారం



అందించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 15వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏ.దీపక్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ -9959151144, మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎంఎస్. సందీప్ జూనియర్ అసిస్టెంట్-950 5185244, రాత్రి 8 గంటల నుండి మరుసటి రోజు ఉదయం ఏడు గంటల వరకు టి.సుశీల్ కుమార్ విఆర్వో-85 22086785 అందుబాటులో ఉంటారని , ఈనెల 16వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జె .రాజశేఖర్-99131 48180, మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు దుర్గ భవాని సీనియర్ అసిస్టెంట్ -9177217896, రాత్రి 8 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 7 గంటల వరకు ఏ. అప్పలనాయుడు జూనియర్ అసిస్టెంట్-6301109905 ఫోన్ నెంబర్ లలో అందుబాటులో ఉంటారన్నారు. అదేవిధంగా ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎన్ వి.రామయ్య జూనియర్ అసిస్టెంట్ -7801007227, మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సిహెచ్.సత్తిబాబు విఆర్వో-8008752520, రాత్రి 8 గంటల నుండి 18వ తేదీ ఉదయం ఏడు గంటల వరకు వి. విద్యాసాగర్-8500077546 నెంబర్లలో అందుబాటులో ఉంటారని ఎటువంటి తుఫాను సమాచారం అయినా కంట్రోల్ రూమ్ అందించినట్లయితే తక్షణం నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.జిల్లాలో అన్ని తహసీల్దార్ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ప్రజలు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల కోసం పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించవలసిందిగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

## పిఠాపురంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్రే మిషన్

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రేటి శ్రీనివాస్





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురంల పట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని(సీహెచ్సీ) ఆధునికీకరించడంతో పాటు అవసరమైన వైద్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.

పిఠాపురం సీహెచ్సీకి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద ఏర్పాటు చేసిన ఎక్స్ రే మిషన్ ఇతర వైద్య పరికరాలను మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్ఎన్ వర్మ, జనసేనా నాయకులు మర్రిడ్డి శ్రీనివాసు, కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి రెబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. సీహెచ్సీ అవుట్ పేషెంట్ వివరాలు, ప్రస్తుత ఆసుపత్రి అవసరాలు, మరుగుదొడ్ల పరిస్థితి, తాగు నీరు ఇతర సదుపాయాలు వంటి వివరాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రసతి విభాగం వార్డును, అందులోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు సూచనలు మేరకు పిఠాపురం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న సీహెచ్సీని అన్నివిధాలా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. నిత్యం నమోదవుతున్న ఓపీ సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రిని ఆధునికరిం చడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, సిబ్బందిని నియమించడం జరుగుతుం దన్నారు. సీహెచ్సీకి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.15 లక్షలతో ఎక్స్ రే మిషన్ సమకూర్చిందన్నారు. నేటి నుంచి ఎక్స్ రే సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సీహెచ్సీ ని ఏరియా ఆసుపత్రిగా ఆధునికరించేందుకు అవసరమైన ప్రతిపాదనని సిద్ధం చేయడం జరిగిందని, ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి జిల్లా కలెక్టర్ తెలిపారు. సీహెచ్సీ లో అవసరమైన రోడ్లు, భవనాల మరమ్మత్తులు మెయింటినెన్స్ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని వీటితో ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి ముఖ్యమైన 38 అంశాలకు గుర్తించామన్నారు. ఈ పనులను రానున్న దీపావళి నాటికి ఒక్కొక్కటి కొలిక్కి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఇందులోని 9 పనులను గత రెండు రోజుల క్రితమే పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వచ్చే మూడు నెలలో ఈ 38 అంశాలను ప్రభుత్వం, సీఎస్ ఆర్ నిధుల సహకారంతో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం సీహెచ్సీ సూపరిండెంట్ డా.సుజాత, పిఠాపురం కమిషనర్ కనకారావు, తహసీల్దార్ వివి.గోపాలకృష్ణ, కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ కాకినాడ జిల్లా యూనిట్ హెడ్ సీహెచ్.శ్రీనివాస రావు, జీఎం హెచ్ఆర్ పి.పద్మనాభం, సీఎస్ఆర్ మేనేజర్ కె.వంశీ కృష్ణ, ఆసుపత్రి సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## ఏలేరు కెనాల్ లో చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

చేపల వేటకి వెళ్లి మృత్యువాత పడ్డ వ్యక్తి ఉదంతం మంగళవారం ఏలేశ్వరం మండలం అప్పన్న పాలెం ఏలేరు కెనాలలో జరిగింది. ఈ సంఘటన సంబంధించి ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వర అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలేశ్వరం గ్రామంలోని నెయిల్ పేటకు చెందిన గుదే శ్రీను అను వ్యక్తి ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో అప్పన్నపాలెం దగ్గరలో గల ఏలేరు కెనాల్ కాలువలో చేపల వేటకు వెళ్లి ట్యూబు మీద చేపల వేట చేయుచుండగా నీరు ప్రవాహానికి ట్యూబుమీద నుండి అదుపు తప్పి ప్రమాదవశాత్తు నీటిలో పడి మునిగిపోయి చనిపోయినట్లుతెలిపారు ఇతనికి ఇద్దరు అబ్బాయిలు. భార్య ఉన్నట్లు భార్య పిర్యాదు మేరకు ఏలేశ్వరం ఎస్సై ఎన్.రామలింగేశ్వర రావు కేసు నమోదు చేసి శవము పంచనామ చేసి పోస్టుమార్టర్ నిమిత్తం ప్రత్తిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై రామలింగేశ్వర తెలిపారు.



## దివ్యాంగులకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు లయన్స్ క్లబ్‌లో సామజిక సాధికారిత న్యాయం – దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. లబ్దిదారులైన దివ్యాంగులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా ట్రై సైకిల్స్, బ్యాటరీ ఆపరేటడ్ మోటార్ సైకిల్ విత్ బాక్స్ ఇతర ఉపకరణాలు అందజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యా%శీ%గుల సహాయార్ధం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో సుమారు 145 మంది లబ్దిదారులకు 26 లక్షల రూపాయలు విలువ చేసే ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన కార్యక్రమం లో పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నాను అన్నారు. దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎన్ డి ఎ శ్రేణులు, అధికారులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు..



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## మెరుగైన పనితీరుతో ఆకట్టుకుంటున్న తూర్పుగోదావరి జిల్లా మహిళా రక్షక్ టీం...

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లాలో మహిళల రక్షణకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మహిళలకు అండగా ఉంటున్న మహిళా రక్షక్ టీం ఇటీవల ఇంస్టాగ్రామ్ పరిచయంతో ఇంట్లో చెప్పకుండా పారిపోయి వచ్చిన మైనర్ బాలికలను, నిన్న రైల్వే స్టేషన్ నందు ఆపదలో ఉన్న మహిళను ఆకతాయి నుంచి కాపాడిన జిల్లా మహిళా రక్షక్ టీం.ఆర్టీసీ కాంప్లెక్స్ సమయం: రాత్రి 12 గంటల 15 నిమిషాలు. ఇద్దరు మైనర్ బాలికలు ఇంస్టాగ్రామ్ లో పరిచయమైన ఒక మైనర్ బాలుడుతో ఇంట్లో చెప్పకుండా రెండు రోజులుగా కనిపించకుండా, రాజమహేంద్ర వరం ఆర్టీసీ నందు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా, పెట్రోలింగ్ లో ఉన్న మహిళా రక్షక్ టీం వారిని గుర్తించి, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ కు సదరు మైనర్ బాలికల తల్లిదండ్రులను పిలిపించి, బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్ప చెప్పడం జరిగింది.రైల్వే స్టేషన్ సమయం రాత్రి ఒంటిగంట 20 నిమిషాలు.అర్ధరాత్రి రైల్వే స్టేషన్ లో ఒంటరిగా ఉన్న మహిళను ఒక ఆకతాయి టీజ్ చేయగా సదరు మహిళ కేకలు వేయగా, అక్కడే పెట్రోలింగ్ లో ఉన్న మహిళ రక్షక్ టీం సదరు వ్యక్తిని అదుపులోనికి తీసుకొని టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తీసుకుని వెళ్లి వార్నింగ్ ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే గుడ్ అండ్ ఎఫెక్టివ్ వర్క్ చేస్తూ, మహిళలకు అండగా ఉంటూ అందరి మన్ననలను పొందుతున్న తూర్పుగోదావరి జిల్లా మహిళా రక్షక్ టీం ను ప్రత్యేకంగా అభినందించినారు.

## రామచంద్రపురం నుండి అంగర మీదుగా ఆర్టీసీ బస్సు నడపాలి!

### నియోజకవర్గ మైనార్టీ బిసి సంఘం అధ్యక్షులు యాట్ల.

ప్రజాభూమి, రామచంద్రపురం.




రామచంద్రపురం బస్ డిపో నుండి వయా ద్రాక్షారామ, వెలంపాలెం, నెలపర్తిపాడు, పాణింగపల్లి,పామర్రు, అంగర మీదుగా రావులపాలెం వరకు ఆర్టీసీ బస్ వెయ్యాలని నియోజక వర్గం మైనారిటీ బి.సి సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజూ వెలంపాలెం చిన్న బజారు సెంటర్ లో చాలా మంది విద్యార్థులు, వయో వృద్దులు నెలపర్తిపాడు, పాణి%శీ%గపల్లి వెళ్లేందుకు బస్సు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిత్యం అటువైపు వెళ్ళే వాహనదారులను బ్రతిమలాడినా ఎవరూ వారిని ఎక్కించుకోరని వారి బంధువులు వచ్చే వరకూ గంటలు కొద్దీ నిరీక్షిస్తూకాలయాపన చేయాల్సిన పరిస్థితి నెలకొందనితెలిపారు.గత సంవత్సరం క్రితం ఎంపీ నిధులతో వెలంపాలెం నుండి పాణింగపల్లి వరకు రహదారి నిర్మాణం జరిగిందని,అలాగే వంతెనలు నిర్మించారని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరిక మేరకు రామచంద్రపురం నుండి వయా వెలంపాలెం మీదుగా రావులపాలెం వెళ్ళుటకు రోజూ ఉదయం ఒక ట్రిప్పు, సాయంత్రం మరో ట్రిప్పు బస్సు ఏర్పాటు చెయ్యాలని ఆయన కోరారు. ఈవిషయంలో త్వరలో ఆర్.టి.సి డిపో మేనేజర్ , రీజనల్ మేనేజర్ ని కలిసి సమస్య తెలియజేస్తానని నాగేశ్వరరావు తెలిపారు.

## బ్రాడీపేటలో అబ్దుల్ కలామ్ జన్మదిన వేడుకలు!

ప్రజాభూమి, రామచంద్రపురం.



అబ్దుల్ కలామ్ పుట్టినరోజు పురస్కరించుకుని రామచంద్రాపురం బ్రాడీపేటలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మంగళవారం బాబ్జీ ఆద్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న నారాయణ స్కూల్లో కలామ్ పుట్టిన వేడుకలకు రామచంద్రాపురం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కూటమి నాయకులు కంచు మర్తి బాబురావు , గొల్లపల్లి కృష్ణ , రవీంద్ర , ఎన్ఎస్ఎస్ ప్రసాద్, నారాయణ ప్రిన్సిపాల్ బోసు శ్రీ హరి పంతులు, దుర్గారావు, కోలా సూరిబాబు, పెదబాబు ,తదితర రామచంద్రపురం ప్రముఖులు ఈ వేడుకలను పాల్గొని కలామ్ చిత్రం పఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

## గొల్లపాలెం ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిన ఎమ్మార్పీఎస్ నేతలు!

ప్రజాభూమి, రామచంద్రపురం



నూతనంగా బాధ్యతలు చేపట్టిన గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ని మర్యాదపూర్వకంగా పలువురు ఎమ్మార్పీఎస్ నేతలు కలిశారు. ఈమేరకు మంగళవారం కాజులూరు మండలం ఎమ్మార్పీఎస్ టీం సభ్యులు ఆయనను కలిసి శాలువా కప్పి బొకే అందజేసి అభినందనలు తెలియజేసారు.ఈసందర్భంగా హాజరైన వారు ఎస్సై మోహన్ కుమార్ తో పరిచయం చేసుకున్నారు.ఆయనని కలిసిన వారిలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఖండవెల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పలివెల రాజు ,పలివెల ఇజ్రాయిల్ రాజు, కొమ్ము కృష్ణమూర్తి , ఇందుర్తి బుజ్జి ,బుంగ నాగేశ్వరరావు ,పలివెల ఇస్సాకు ,పలివెల రవి,దార్ల బాబి,తాతపూడి ఇశ్రాయేలు, తదితరులు ఉన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్న సమారాధన

ప్రజా భూమి.గండేపల్లి



గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఉభయగోదావరి జిల్లాల ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహంఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ దొమ్మ శ్రీను, అడబాల భాస్కరరావు, ఎర్రంశెట్టి బాబ్జి, మేడుబోయిన శ్రీను,వెలిది చిన్నోడు, పితాని వీరబాబు, కూటమి నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, ఇతర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు.త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ ద్వారా పంచాయతీలలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా మంగళవారం కాకినాడ రూరల్ మండలం నేమాం, వాకలపూడి, వలసపాకల, రమణయ్య పేట (రాయుడు పాలెం), రమణయ్య పేట (శ్రీ చైతన్య స్కూల్) ప్రాంతాలలో సిసి రోడ్లు,పలు అభివృద్ధి పనులకు నానాజీ శంకుస్థాపన శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు,పెంకే శ్రీనివాస బాబా,కాకరపల్లి చలపతి,జిల్లా అధికారిణి అడపా వెంకటలక్ష్మి,సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 16 నుంచి ఇసుక త్రవ్వకాలు ప్రారంభించండి. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఇసుక ఓపెన్ రీచ్ ల కేటాయించిన " ఎల్ వన్ " అభ్యర్థులు త్రవ్వకాలు నేపథ్యంలో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలు, కనీస వేతనం సౌకర్యం కల్పించడం ద్వారా జవాబుదారీతనం ఉండేలా పర్యవేక్షణా తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.మంగళవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ అనుసరించి అక్టోబర్ 16 నుంచి ఎల్ వన్ అభ్యర్థులు ఇసుక త్రవ్వకాలు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 14 ఒపెన్ రిచ్ లని కేటాయించిన వివరాలు తెలియ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఆమేరకు సంబంధిత బిడ్డర్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించడంపై పర్యవేక్షణా తప్పనిసరి అని స్పష్టం చేశారు. కనీసం రోజుకి 1000 మెట్రిక్ టన్నులు త్రవ్వకాలు చెయ్యాల్సి ఉంటుందన్నారు.

ఎటువంటి యంత్రములు వినియోగించరాదని, త్రవ్వకాల ప్రక్రియ కోసం పనిచేసే వారికి ఉపాధి హామీ కూలీ వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ఆమేరకు క్షేత్ర స్థాయి అధికారుల పర్యవేక్షణ కీలకం అన్నారు. రీచ్ లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం, త్రవ్వకాలు, రవాణా, రికార్డుల నిర్వహణ, డెలివరీ తదితర అంశాల విషయంలో ఇప్పటికే సూచించిన సూచనలు ఎటువంటి డివియేషన్ రాకుండా చూసుకోవాలన్నారు. ఎన్జిటి మార్గదర్శకాలు మేరకు ఈ బోట్స్ మాన్ సొసైటీస్ డీసెల్ టేషన్ ప్రక్రియను చేపట్టేందుకు అనుమతులు జారీ చేశామని , అందుకు అనుగుణంగా రీచ్ లో ప్రారంభం కానున్నాయని తెలియ చేశారు. త్రవ్వకాలు కోసం నిర్దేశించిన ప్రకారం ఆయా ఎల్ వన్ కార్యకలాపాలు పై విజులెన్స్ ఉండాలన్నారు. జిల్లా, డివిజన్ స్థాయి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి వాహనానికి జియో టాకింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈమేరకు క్రాస్ చెక్ చెయ్యడం తో పాటు, డివియేషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు తనిఖీలు ముమ్మరంగా నిర్వహించి, ఆమేరకు నివేదికను డివిజనల్ అభివృద్ధి అధికారి కి పంపాలని కలక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, అదనపు ఎస్పి ఏ వి సుబ్బరాజు , ఆర్డీవోలు ఆర్ . కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఏ డీ మైన్స్ డి. ఫణి భూషణ్ రెడ్డి, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి వై శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ ఈ ఆర్. కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రానికి పంచాయతీ నీటిని సరఫరా చేయాలి

### ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసే నీటిని పిల్లలకు అందజేయాలి : కలెక్టర్ ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అంగన్వాడీ కేంద్రాలకు గ్రామ పంచాయతీల నుంచి కొళాయి కనెక్షన్ ద్వారా మంచినీటి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియజేశారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఐసిడిఎస్ ఆర్డబ్ల్యూఎస్ పిఆర్ విద్యుత్ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంత్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు స్వచ్ఛమైన తాగునీరు అందజేయాలన్నారు. అందులో భాగంగా స్థానిక గ్రామపంచాయతీ ల నుంచి ట్యాప్ కనెక్షన్లను ఆయా అంగన్వాడి కేంద్రాలకు అనుసంధానం చేస్తూ చర్యలు చేపట్టాలని ఆ మేరకు ప్రతిపాదనను సిద్ధం చేయాలన్నారు. సదరు అంగన్వాడి కేంద్రాలకు పంచాయతి వాటర్ కనెక్షన్ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని ఆర్వో ప్లాంట్ కు అనుసంధానం చెయ్యాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులకి మనం తీసుకునే త్రాగునీరు కూడా ఒక కారణం అని, ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ శుద్ధి చేసిన నీటిని మాత్రమే తీసుకొవడం జరుగుతున్నట్లు తెలిపారు. ఆమేరకు అధికారులు తగిన ప్రతిపాదనలతో రావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా విషయంలో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఐ సి డి ఎస్ అధికారులతో పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయం చేసుకొని నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్పిడి కే కృష్ణకుమారి, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి. వి. గిరి , ఎస్ ఈ (విద్యుత్) కే. తిలక్ కుమార్ , ఎస్ ఈ పంచాయతీ రాజ్ ఎండి అల్లిముల్లా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రూరల్ లో పల్లె పండుగ

ప్రజాభూమి, కాకినాడరూరల్




పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పంతం నానాజీ శంకుస్థాపన చేశారు. నానాజీ మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ ద్వారా పంచాయతీలలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా మంగళవారం కాకినాడ రూరల్ మండలం నేమాం, వాకలపూడి, వలసపాకల, రమణయ్య పేట (రాయుడు పాలెం), రమణయ్య పేట (శ్రీ చైతన్య స్కూల్) ప్రాంతాలలో సిసి రోడ్లు,పలు అభివృద్ధి పనులకు నానాజీ శంకుస్థాపన శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు,పెంకే శ్రీనివాస బాబా,కాకరపల్లి చలపతి,జిల్లా అధికారిణి అడపా వెంకటలక్ష్మి,సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజపూడి లో ట్రాన్స్ఫార్మర్ నుంచి చెలరేగిన మంటలు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం రాజపూడి గ్రామం లో సోమవారం రాత్రి రావులమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుంచి ఒక సారి గా మంటలు చెలరేగాయి. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయ్యాందోళనకు గురయ్యారు. దీనిపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరిగించుకున్న పట్టించు కోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు

## గొల్లపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వాసంశెట్టి సత్యం!



ప్రజాభూమి,రామచంద్రాపురం.

కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామ పంచాయతీపరిదిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సుమారు 25 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు నిర్మాణ అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం శంకుస్థాపనలు చేశారు . ఈమేరకు మంగళవారం తోట త్రిమూర్తులు కాలనీలో ఈ అబివృద్ధి పనులకు సత్యం భూమిపూజ చేసారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అబివృద్ధి అధికారి జె.రాంబాబు, పంచాయితీ కార్యదర్శి రవి,సర్పంచ్ ప్రసన్న మౌనిక ,కూటమి నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి గుబ్బల ఏసురాజు,తోట కృష్ణ, నున్న కాశీ,అంగర కృష్ణ, పిల్లారిశెట్టి రాంబాబు,అంగర శ్రీను,బొమ్మిడి సోమాలమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## నన్నయలో అబ్దుల్ కలాం జయంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. "మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా యూనివర్సిటీ ఈసీ హాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విశ్వవిద్యాల అధికారులు నివాళులర్పిస్తున్నాను. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశం కోసం, ప్రజల కోసం, విద్యార్థుల కోసం జీవితాంతం శ్రమించిన మహనీయుడు కలాం అని కొనియాడారు. విద్య, విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఎనలేని సేవలందించిన కలాం చిరస్మరణీయుల అని నివాళులర్పించారు. ప్రజలందరికీ అబ్దుల్ కలాం ఆదర్శమూర్తి అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి విజయనిర్మల, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ సాయిబాబా జీవితం ఆదర్శనీయం

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి రాజానగరం

మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ప్రజా ఉద్యమకారుడు ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా మరణం పట్ల ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజానగరం రావుల చెరువు గట్టు ఏరియాలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ జీవితాంతం ప్రజల పక్షాన నిలిచిన నేరానికి అర్బన్ నక్సలైటుగా,మావోయిస్టు యాక్టివిస్టుగా ముద్ర వేయబడి పదేళ్ళ జైలు శిక్షలతో అనారోగ్యం పాలైన ప్రొఫెసర్: సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు..90 శాతం అంగవైకల్యంతో అమలాపురం నుండి హైదరాబాదుకు అక్కడి నుండి ఢిల్లీ యూనివర్సిటీ దాకా ప్రజా ఉద్యమాల గుండా ఆయన సాగించిన పయనం ఎంతోమందికి ఆదర్శం. అన్నారు.తీవ్రమైన రాజ్య హింసలో,అకారణ శిక్షల మధ్య దశాబ్దం పాటు తీవ్రమైన నిర్బంధంలో జైలు జీవితం గడిపిన ఆయన జీవితం నుండి నేటి యువత నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు.దేశద్రోహ చట్టాలతో, UAPA లాంటి నిరంకుశ చట్టాలతో నిరపరాధిగా నిరూపించుకునే బాధ్యత రాజ్యం నుండి ముద్దాయికి సంక్రమించడం, పదేళ్ల తర్వాత నిరపరాధిగా తేల్చడమే అతని మరణానికి మూలకారణం అన్నారు.




అందుకే ఇది రాజ్యం హత్య తప్ప మరొకటి కాదన్నారు.భారత న్యాయ సంహిత పేరిట వలస చట్టాలను మరింత పదును పెడుతున్న దుర్మార్గాన్ని, ప్రజాస్వామిక వాదుల గొంతు నొక్కి, దండకారణ్యంలో ప్రజలపై అధర్మ యుద్ధాన్ని సాగిస్తున్న పాలక కుట్రలకు వ్యతిరేకంగా పోరాడటమే,జి.యన్ సాయిబాబాకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. అలాగే ప్రొఫెసర్ సాయిబాబా జైల్లో గడిపిన 10 సంవత్సరాలు కాలాన్ని పరిగణలోకి తీసుకుని భార్య బిడ్డలకు యూనివర్సిటీ జీతం చెల్లించాలి అన్ని ప్రజా సంఘాల తరపున ప్రొఫెసర్ సాయిబాబా కు ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టుయు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు మరియు జి నారాయణరావు కే మహాలక్ష్మి డి సత్తిబాబు. ఆర్ తమ్మి రాజు వర్ధనపు శివాజీ పలివెల సత్తిబాబుతదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి



# నిత్య పూజేశ్వర స్వామి తలనీలాల వేలంపాట

## వేలంపాట చాపాడు మండలం జి రామకృష్ణ దక్కింది



ప్రజాభూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం మండలం వంతాటి పల్లె గ్రామపంచాయతీ లంకమల్ల అడవుల్లో వెలిసిన శ్రీ నిత్యపూజేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం విడిదినాల్లో తలనీలాల వేలంపాట మంగళవారం రంగనాథ స్వామి ఆలయంలో వేలం పాట జరిగింది చాపాడు మండలం పల్లవోలు గ్రామాలు చెందిన జి రామకృష్ణ,2,35,000 / వేల రూపాయలకు హెచ్చుదారుడుగా పాటను దక్కించుకున్నాడు ఈ సందర్భంగా ఎండోమెంట్ ఈవో మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేలంపాటలో 11 మంది పాల్గొనగా5 మంది సభ్యులు డిపాజిట్ కట్టారని హెచ్చు దారునిగా తలనీలాలు వేలం పాట జి రామకృష్ణ దక్కించుకున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్ధన్, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి వంతాటి పల్లె గ్రామ ప్రజలు ఆలయ సిబ్బంది చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ చేసిన వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య



ప్రజా భూమి ఒంటిమిట్ట:

మండల కేంద్రమైన సిద్ధవటం పశు వైద్యశాలను మంగళవారం వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య ఆకస్మిక తనిఖీ చేసి వెటర్నరీ వైద్యశాల సిబ్బంది వివరాలు సేకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఉద్యోగి సమయపాలన దిశగా వైద్య శాలకు రావాలని పల్లె ప్రాంతాల్లో సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉండి తగు సలహాలు సూచనలు రైతులకు ఇవ్వాలని ఆయన అన్నారు ఈనెల 16వ తేదీ నుండి 31 వరకు జరిగే నట్టల నివారణ ప్రోగ్రాంలో ప్రతి ఒక్కరూ పాల్గొని నట్టల నివారణ పై రైతులకు తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీదేవి పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు

## తప్పిన పెను ప్రమాదం



ప్రజాభూమి ముద్దనూరు

బ్లాక్ పౌడర్ రవాణా చేస్తున్న లారీ అదుపుతప్పి బ్రిడ్జి, కారు, విద్యుత్ స్తంభాన్ని, ఢీకొని ఓ ఇంటిలోకి దూసుకెళ్లి కుటుంబ సభ్యులను భయ్యా భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన. స్థానిక గ్రామం నుండి వాహనాలు వెళ్లేనేషనల్ హైవేలో మంగళవారం పెను ప్రమాదం జరిగింది. మద్యం మత్తులో డ్రైవరు క్లీనర్ ఇరువురు మద్యం సేవించి, జమ్మలమడుగు వైపు నుండి ముద్దనూరు వైపుకు వస్తూ వాహనాన్ని అదుపు చేయలేక, రైల్వే గేటు సమీపంలో రాగానే, రైల్వే గేటు మూసి ఉండడంతో దగ్గరలో ఉన్న బ్రిడ్జిని తగిలి సేఫ్టీ గోడను బద్దలు కొడుతూ అక్కడ నిలబడిన కారును, ఆటోను నుజ్జు నుజ్జు చేస్తూ విద్యుత్ స్తంభాన్ని తునాతనకలు చేసుకుంటూ సమీపంలో ఇంటిలోకి తీసుకెళ్లి ఆ కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురిచేసింది. అలాగే వారికి దాదాపు 7 లక్షల మేర నష్టం జరిగినట్లు తెలుస్తుంది. సంఘటన జరిగిన అనంతరం హుటాహుటిన స్థానికులు డ్రైవర్ను క్లీనర్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలిపి పోలీసులకు అప్పగించారు. వారిని పోలీస్ స్టేషన్ లో డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష చేయగా వారు ఇరువురు పూర్తిగా మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నట్లు తెలిసింది. అలాగే అలాగే ఈ సంఘటనలో లారీ దూసుకెళ్లిన ప్రదేశంలో ఓ దుకాణం నిర్వహించుకుంటూ కుటుంబ పోషణ చేసుకునేవారు ఈ సంఘటనతో ఆ కుటుంబ సభ్యుల జీవనభృతి కూడా కోల్పోయి నిర్వీర్యం అయ్యారని స్థానికులు వాపోతున్నారు. అయితే బ్లాక్ పౌడర్ గతంలో కూడా రవాణా విషయంలో అక్కడ కొన్ని రోజులు మరోచోట కొన్ని రోజులు రవాణా చేస్తూ అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వీటి పైన అధికారులు ఇప్పటికైనా ప్రత్యేక ఎంక్వయిరీ చేయాలని, అలాగే నష్టపోయిన వారికి నష్టపరిహారం అందేలా చూడాలని అధికారుల ను కోరుకుంటున్నారు.

# హసన్ బాదలో పొలం పిలుస్తోంది గ్రామసభ!






ప్రజాభూమి, రామచంద్రపురం


హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన ఏ.ఓ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహాయకులు ధరణి నిర్వహణలో "పొలం పిలుస్తోంది"కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు రైతులు పాల్గొనగా గ్రామ పెద్దలు, సీనియర్ టిడిపి నేత చింతపల్లి వీరభద్ర రావు , ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఏ ఓ సత్యప్రసాద్ రైతులకు పంట కాలువలు పూడిక తీయుట, ధాన్యం కొనుగోలు విషయంలో పద్ధతులను ఈ పంట పై గ్రామ సభ,ఈ పంట లాభాలు గురుంచి అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చింతపల్లి వీరభద్రరావు మాట్లాడుతూ పంటలలో ఆధునిక పద్ధతులపై రైతులకు,వ్యవసాయ అధికారులు మరింత అవగాహన కల్పించాలని కోరారు.సర్పంచ్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు. అనంతరం పొలం పిలుస్తోంది పోస్టర్ ను సర్పంచ్, గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్ర రావు,వ్యవసాయ అధికారి సత్యప్రసాద్ ఆవిష్కరించారు. హసన్ బాద గ్రామ వ్యవసాయ సహాయకురాలు ధరణి ఈ పంట సామాజిక తనిఖీ జాబితాను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ సత్తిబాబు, వార్డ్ సభ్యులు పాండు, గ్రామ రైతులు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇది పల్లె పండుగ..పల్లె ప్రగతిజాతర

## తొండంగి మండలంలో యనమల రాజేష్

ప్రజా భూమి తుని

పల్లె అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రతి పల్లె రూపురేఖలు మారుస్తామని తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యనమల రాజేష్ అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ లిపల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధికి బాటలు పరుస్తున్నామని పల్లె పండుగ ప్రారంభోత్సవ సభలో అన్నారు.అభివృద్ధి ప్రదాయిని ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలకు అనుగుణంగా కూటమి నేతలతో కలిసి యనమల రాజేష్ పల్లె పండుగ జాతరనుప్రారంచారు.ఇందులో భాగంగా తొండంగి మండలం,కృష్ణాపురం పైడికొండ,ఆనూరు గ్రామాలలో స్థానిక శాసనసభ్యురాలు లియనమల దివ్య మంజూరు చేసిన నిధులతో ఆయన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు మండల టీడీపీ అధ్యక్షులు చొక్కా అప్పారావు ,కొయ్యా కేశవ్,కంద శ్రీధర్ , యాన్న మురళీ కృష్ణ మాకినిడి అప్పారావు, బంటు పల్లి అన్వేష్,మాకినిడి శ్రీధర్ జాగు గోవిందు ,మేడిశెట్టి శ్రీను ,పలివేల లోవరాజు గారు గెడం నాగబాబు నర్సీ దుర్గ , ఉట్టికొట్టు శ్రీధర్ ,పప్పు అప్పలరాజు నక్క ఏసు బిరుసు ఈశ్వరావు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






# అమ్మ పేరు మీద మొక్క నాటుదాం-భావితరాలకు మంచి పర్యావరణాన్ని బహుమానంగా ఇద్దాం

**డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకోవాలి**
**ఆర్ డివో అన్నపూర్ణ ప్రత్యూష**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మునిసిపల్ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల లో నెహ్రూ యువ కేంద్రం, కళాశాల జాతీయ సేవా పథకం , స్నేహిత అమృత హస్తం సేవాసమితిల సంయుక్త ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం కార్యక్రమం లో భాగంగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆర్డిఓ అన్నపూర్ణ ప్రత్యూష కళాశాల డీన్ మాధవ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం కార్యక్రమం లో భాగంగా ఆర్డీవో అన్నపూర్ణ ప్రత్యూష మొక్కలు నాటి, నీరు పోసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటవలసిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన అమ్మపేరు మీద ఒక మొక్క నాటుదాం కార్యక్రమం భవిష్యత్ తరా లకు పునాది అని,చిన్న, పెద్ద, ధనిక,పేద అనే తారతమ్యం లేకుండా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద ఒక మొక్క నాటి,ఆ మొక్క ను సంరక్షించి చెట్టు ను చేసి,ఇలా మనంద రం నాటిన చెట్లతో వచ్చే ఆక్సిజన్ ను సమస్త జీవ కోటికి బహుమానంగా ఇద్దాం అన్నారు. ఇలా కూడా అమ్మ ఋణం కొంతైనా తీర్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి నివేదిత,జయమ్మ,అరుణ, నజ్మా,ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్,సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చవ్వా వేదమణి స్మారకార్థం దివ్యాంగులకు వైయస్ మనోహర్ రెడ్డి నిత్యావసరాల వితరణ



ప్రజాభూమి పులివెందుల టౌన్

వైయస్ చిన్న కొండారెడ్డి కుమార్తెగా ఉన్నత కుటుంబంలో జన్మించి, చవ్వా వెంకటసుబ్బారెడ్డి ధర్మపత్నిగా, కుటుంబ ఉన్నతి కోసం అహర్నిశలు శ్రమించి, కుమారులు, కోడళ్లు, మనవళ్లతో ఆనందమయమైన జీవితం గడిపి, 86 సంవత్సరాల వయసులో తనువుచాలించి, పరిపూర్ణ జీవితాన్ని అనుభవించిన వేదమణెమ్మ చిరస్మరణీయురాలని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ పేర్కొన్నారు.దివంగత సి వి సుబ్బారెడ్డి సతీమణి చవ్వా వేదమణి పెద్దకర్మ సందర్భంగా, ఆమె సోదరుడు వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్ , వైఎస్ఆర్సీపి పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఆమె ఆత్మశాంతి కొరకు రెండు నిమిషాలు మౌనంపాటించి ఘననివాళి అర్పించారు. అనంతరం వైయస్ మనోహర్ రెడ్డి సమకూర్చిన నిత్యావసర సరుకులను 30 దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. అంతకు మునుపు పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో స్వర్గీయ వేదమణి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన జ్ఞాపకార్థ ప్రార్థనా కూడిక కార్యక్రమంలో ఆమె ఆత్మశాంతి కొరకు ప్రత్యేకప్రార్థనలు నిర్వహించి, అనంతరం విందుకార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్హాఫిజ్ , నూర్ భాషాసంఘం తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు ఓతూరు రసూల్ , కౌన్సిలర్లు కిషోర్,రాజశేఖర్ రెడ్డి, ఖాదర్, కాంతమ్మ, వైఎస్ఆర్సీపి నాయకులు హరి, చలపతి, భాస్కర్ రెడ్డి, సోఫాలవీరా, సారే రాజేష్, బలిజపల్లి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.16లక్షల సీఎస్ఆర్ నిధులతో క్రీడా సామాగ్రి పంపిణీ

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ని ఆర్.ఆర్.బీ.హెచ్.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్ఎన్.వర్మ జనసేనా నాయకులు మర్రెడ్డి శ్రీనివాసు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి విద్యార్థులు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.

తొలుత జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు పాఠశాలలోని విద్యార్థులు మరుగుదొడ్లను, వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం, మధ్యాహ్నం భోజనం నాణ్యత ఇతర పనులను పరిశీలించి పాఠశాల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు నాణ్యమైన విద్యను బోధించడం పాటు విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గంలో క్రీడా మైదానాలు ఉన్న 32 ప్రభుత్వ పాఠశాలను గుర్తించామన్నారు.ఈ 32 పాఠశాల విద్యార్థులకు రూ.16 లక్షల నిధులతో ప్రతి పాఠశాలకు 21 రకాల క్రీడా పరికరాలతో కూడిన రెండేసి కిట్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తొలిదశలో భాగంగా నేడు 14 పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఒక్కొక్క కిట్ చొప్పున పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు.క్రీడలు పట్ల ఆసక్తిని పెంపొందించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.పాఠశాలలకు పంపిణీ చేస్తున్న క్రీడా సామాగ్రిని సక్రమంగా వినియోగించుకుంటూ విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ క్రీడా అభివృద్ధి అధికారి బి శ్రీనివాస రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జూదరుల అరెస్టు- సీఐ సురేష్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

మంగళవారం రాబడిన సమాచారం మేరకు వేంపల్లి సీఐ సురేష్ రెడ్డి నేతృత్వంలో ఎస్సై తిరుపాల్ నాయక్ మరియు వారి సిబ్బంది కలిసి వేంపల్లి మండలం చింతలమడుగు పల్లె గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు పేకాటరాయలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5వేల రెండు వందల రూపాయలు నగదును సీజ్ చేయడం జరిగింది. పట్టుబడ్డ జూదరులపై కేసు రిజిస్టర్ చేయడమైనదని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్ తో పాటు కానిస్టేబుల్స్ నజీర్, కిరణ్ పాల్గొన్నారు.

# అర్హులైన రైతులను ఓటర్ల జాబితాలో చేర్చాలి



ప్రజాభూమి, పులివెందుల

సాగునీటి సంఘాల ఎన్నికలు రానున్న నేపథ్యంలో అర్హులైన రైతులను గుర్తించి ఓటర్ల జాబితాలో చేర్చాలని తహశీల్దార్ నజీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన ఎంపీడీవో రామాంజనేయులు రెడ్డి తో కలిసి ఆర్ఐ,విఆర్ఓ సచివాలయ అడ్మిన్లతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వివరాలను సేకరిం చి ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. కొత్త గా అర్హులైన రైతుల్ని ఓటర్లగా చేర్చి జాబితాను సిద్ధం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సచివాలయ అడ్మిన్ లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు పల్లె పండుగ వారోత్సవాలు

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎంపీడీవో



ప్రజాభూమి, పులివెందుల టౌన్

గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహిస్తుందని పులివెందుల ఎంపీడీవో రామాంజనేయ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా మండలంలోని కానేపల్లె,పుల్లాయిని పేట గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎంపీడీవో రామాంజనేయులు రెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను నిర్వహిస్తుందని అందులో భాగంగా 10 లక్షల రూపాయలతో రోడ్డు, కాంపౌండ్ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సిఇఒగా ఓబులమ్మ

ప్రజాభూమి,కడప



జిల్లా పరిషత్ సిఇఒగా సి.ఓబులమ్మ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున అధికారులను బదిలీలు చేసిన సంగతి తెలిసిందే. జిల్లా పరిషత్ సిఇఒ సుధాకర్‌రెడ్డిని సత్యసాయి జిల్లా డిఎల్ డిఒగా బదిలీ చేసింది. ఆయన స్థానంలో అనంతపురం జడ్పి సిఇఒ సి.ఓబులమ్మను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె రెండు వారాలుగా సిఇఒగా బాధ్యతలు స్వీకరించడానికి తటపటాయించడంతో సందేహాలు నెలకొన్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్య తలు స్వీకరించిన సిఇఒ ఓబులమ్మ జడ్పి చైర్‌పర్సన్ శారదమ్మను కలిశారు. ఆమె వెంట మాజీ సిఇఒ సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ సిఇఒ మైథిలి ఉన్నారు. జడ్పి వైస్ చైర్మన్ బాలయ్య, ఉద్యోగుల సంఘం నాయకులు నాగిరెడ్డి, మల్లేశ్వరరెడ్డి, నాగభూషణం సిఇఒను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ కు తాడిపత్రి చిన్నారులు ఎంపిక

ప్రజాభూమి, తాడిపత్రి



అనంతపురం రామ్ నగర్, నెహ్రూ ప్రగతి వనంలోని ఎమ్.ఏ.కె స్కేటింగ్ రింక్ నందు నిర్వహించిన జిల్లాస్కూల్ గేమ్స్, జిల్లా స్కేటింగ్ సెలక్షన్స్ అండర్ -14, 17, 19 విభాగాల్లో తాడిపత్రి చిన్నారులు రాష్ట్ర స్థాయి స్కేటింగ్ కు ఎంపికైనారు. తాడిపత్రికి చెందిన టాలెంట్ స్కేటింగ్ అకాడమికి చెందిన చిన్నారులు అండర్ - 14,17,19 విభాగాల్లో జిల్లా సెలక్షన్లలో పాల్గొని సత్తా చాటారు. ఈ పోటీల్లో సత్తా చాటిన తాడిపత్రి చిన్నారులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈసందర్భంగా టాలెంట్ స్కేటింగ్ కోచ్ మధు మాట్లాడుతూ అండర్-14 బాలికల విభాగంలో పొరాల హైందవి రజితం సాధించగా, పూజిత కాంస్యం సాధించారని తెలిపారు. బాలుర విభాగంలో భాను అఖిల్, కాంస్యం సాధించారని తెలిపారు. అండర్ -17 బాలుర విభాగంలో రామ్ చరణ్ బంగారు, హేమంత్ రజితం, అండర్-19 విభాగంలో శ్రీహరి కాంస్యం సాధించారని తెలిపారు. విజేతలకు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ సుగుణ బహుమతులు అందజేశారు. ఈనెల 17,18,19న కాకినాడలో జరగబోయే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో విజేతలు పాల్గొంటారని కోచ్ మధు తెలిపారు.

## నందలపాడును క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుదాం...

ప్రజాభూమి, తాడిపత్రి



నందలపాడును క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కౌన్సిలర్ విజయకుమార్ పిలుపు నిచ్చారు. నందలపాడు లోని ఖాళీ స్థలాలలో ఉన్న నీటి కుంటలను మంగళవారం కౌన్సిలర్ విజయ కుమార్ మిని జేసీబీతో పూడిపించారు. ఈసందర్భగా కౌన్సిలర్ విజయకుమార్ మాట్లాడుతూ రాబోవు రెండు రోజులలో భారీ తుఫాను కారణంగా వర్షాలు ఎక్కువ పడుతాయన్న సమాచారంతో నందలపాదులోని కుంటలలో వర్షపు నీరు నిలువ ఉండకుండా, మట్టితో పూడిపించడం జరిగిందని తెలిపారు. వర్షపు నీరు నిలువ ఉన్నందు వలన దోమల బెడదతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపాలిటీకి చెందిన మిని జేసీబీతో కుంటలను పూడిపించడం జరిగిందన్నారు. కాలనీలోని కుంటలన్ని కౌన్సిలర్ విజయకుమార్ పూడిపించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామాల్లో జోరుగా పల్లె పండుగ -అభివృద్ధి పనులకు భూమి పూజలు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమం హిందూపురం మండలంలో జోరుగా సాగుతోంది. గ్రామీణ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ పేరిట నిధులను మంజూరు చేసి రహదారులు, మురికి కాలువలు తదితర అభివృద్ధి పనులను చేపట్టేందుకు నిధులను మంజూరు చేసింది. ఇందులో భాగంగా మంగళవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని మలుగూరు, ఎం.బీరేపల్లి గ్రామాల్లో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి ఆధ్వర్యంలో భూమి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన చేరుకునేందుకు అధికారులందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ హనుమే నాయక్, ఏపీవో లలిత కుమారి, మాజీ సర్పంచ్ రషీద్, జాతీయ ఉపాధి హామీ పథకం, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో "కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు"

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో సమస్యాత్మక గ్రామాలు, కాలనీలలో పోలీసుల తనిఖీలు**

**రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితుల ఇళ్లల్లో విస్తృత చెకింగ్ లు**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు మంగళ వారం జిల్లా అంతటా ఏకకాలం లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. సి.ఐ.లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల, ఇతర రాష్ట్రాల మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో, అలాగే పశువుల పాకలు, గడ్డి వాము నిల్వల ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. ఆయా గ్రామాల్లో ఫుట్ పెట్రోలింగ్ చేపట్టారు. అనంతరం... గ్రామసభలు నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు.

## పేకాట స్థావరంపై ఇటుకలపల్లి పోలీసుల దాడులు

**ఏడుగురి అరెస్టు.. రూ. 30,190 నగదు, 5 బైకులు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం**

ప్రజాభూమి, అనంతపురము



జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు మంగళవారం ఇటుకలపల్లి పోలీసులు పేకాట స్థావరంపై దాడులు చేశారు. సి.ఐ. హేమంత్ కుమార్ పర్యవేక్షణలో, ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కందుకూరు గ్రామ పొలాల్లో దాడులు నిర్వహించి ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 30,190 నగదు, 5 బైకులు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## ఖైదీల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి-పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

**-త్వరితగతిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**- జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్**

ప్రజాభూమి,హిందూపురంటౌన్



వివిధ నేరాలు చేసి జైళ్లకు వచ్చే ఖైదీల పట్ల నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. మంగళవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉప కారాగారంలో ఉన్న ఖైదీలు, ఏ ఏ నేరాలు చేసి జైలుకు వచ్చారు, ఆయా ఖైదీలకు న్యాయవాదులు ఉన్నారా లేదా అన్న విషయాలను జైలు అధికారి అంజి నాయక్ తో అడిగి తెలుసుకున్నారు. అనంతరం శివప్రసాద్ యాదవ్ నేరుగా ఖైదీలతో వివిధ అంశాలపై అడిగి తెలుసుకున్నారు. వైద్య సహాయం సకాలంలో అందుతుందా, నాణ్యమైన ఆహార పదార్థాలను వడ్డిస్తున్నారా, జైలులో ఏమైనా ఇబ్బందులకు గురవుతున్నారా అన్న విషయాలను నేరుగా ఖైదీలతోనే అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ పరంగా పరిశీలించి ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. న్యాయం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. జైలుకు రావడం వల్ల కుటుంబ మర్యాద దెబ్బ తినడంతో పాటు ఆర్థికంగా కూడా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత ప్రవర్తన మార్చుకుని మెలగాలన్నారు. అనంతరం జైలు గదులు, వంటగది, శుద్ధ నీటి ప్లాంట్ తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ, స్థానిక ఉపకారాగారంలో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఉంటాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన నిఘా నేత్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పదిమంది చేసే పనిని ఒక్క సీసీ కెమెరా చేస్తుందని, ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా జైలు ఆవరణలోనూ, ఖైదీలు ఉండే గదుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీనికి తోడు కూరగాయలు, నిత్యావసరాలు కూడా శుభ్రంగా ఉంచుకుంటూ పరిశుభ్రత పాటించాలన్నారు. ముఖ్యంగా న్యాయ సేవా అధికార సంస్థ కోసం ప్రత్యేకంగా ఉప కారాగారంలో ఓ గదిని ఏర్పాటు చేయాలని ఉప కారాగారాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాది నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది శారద, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ కామాంధులు అరెస్ట్

**-48గంటల్లో కేసును ఛేదింపు-నిందితుల్లో ముగ్గురు మైనర్లు**

**-స్పెషల్ కోర్టు ద్వారా నిందితులకు కఠినంగా శిక్ష పడేలా కృషి**

**-మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే సహించేది లేదు**

**-విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వి.రత్న**

ప్రజాభూమి, హిందూపురంటౌన్



అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టిన కామాంధులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. రత్న పేర్కొన్నారు. దోపిడీలు, అత్యాచారాలకు పాల్పడడం అలవాటుగా మారిన వ్యక్తులే వలస కూలీలపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారని చెప్పారు. మంగళవారం స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ వీకే మహేష్ తో కలిసి ఎస్పీ వివరాలను వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితులు నాగేంద్ర, ప్రవీణ్ పాటు మరో ముగ్గురు మైనర్లను అరెస్టు చేసినట్లు తెలిపారు. గత రెండు రోజుల క్రితం నిర్మాణంలో ఉన్న ఓ ఫ్యాక్టరీ వాచ్ మెన్ కుటుంబం నివాసముంటున్న షెడ్డులోకి ప్రవేశించి అత్తా కోడలిపై సామూహిక అత్యాచారానికి పాల్పడి షెడ్డులో ఉన్న రూ.5.200 నగదును దోచుకెళ్లినట్లు తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామన్నారు. చిలమత్తూరు మండలం నల్లబొమ్మినపల్లి గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న పేపర్ మిల్ లో ఓ కుటుంబం వాచ్ మెన్ పనులు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. హిందూపురం పట్టణానికి చెందిన పాత నేరస్తులు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని ఈ నెల 12న రాత్రి వేళలో నల్లబొమ్మనపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఓ కుటుంబ సభ్యులు పై దాడి చేసి ఇంటిలో ఉన్న రూ.5.200 నగదు దోచుకుని, ఇద్దరు మహిళలను (అత్తా,కోడలు) అత్యాచారం చేసి పరారైనట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితులు చిలమత్తూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వెంటనే తనతో పాటు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలన చేసి వివరాలను సేకరించామన్నారు. ఈ సంఘటన పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు. నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ప్రత్యేక శ్రద్ధ వహించి కేసును త్వరితగతిన ఛేదించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందుకు అనుగుణంగా నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి సిసి ఫుటేజీల ద్వారా నిందితుల ముఖ చిత్రాలను గుర్తించి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాచారానికి ఒడిగట్టిన నిందితుల జాడ తెలుసుకొని, 48 గంటలలోపే నిందితులను అరెస్టు చేశామన్నారు. అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రధాన నిందితుడు నాగేంద్ర, ఇతను పాత నేరస్థుడని ఇతని ఆధ్వర్యంలోనే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. ఆరు మంది నిందితులు ఈ దుర్ఘటనకు పాల్పడ్డారన్నారు. ఇందులో 5 మందిని అరెస్ట్ అరెస్టు చేయడంతో పాటు దోచుకెళ్లిన నగదు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితుల్లో మరో వ్యక్తి చాకలి శీనా పరారీలో ఉన్నాడని, ఇతన్ని సైతం త్వరలో పట్టుకుంటామన్నారు. నిందితుల్లో ముగ్గురు బాల నేరస్తులు ఉన్నారని, వీరిని జువైనల్ హోమ్ కు తరలించడం జరుగుతుందన్నారు. మిగిలిన వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఈ కేసుకు సంబంధించి స్పెషల్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. ముద్దాయిలకు కఠిన శిక్ష పడేలా చూస్తామన్నారు. మహిళల పట్ల అనుచితంగా ఎవరు ప్రవర్తించిన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. వారు ఎంతటి వారైనా కేసు నమోదు చేసి, చట్టపరంగా శిక్షిస్తామన్నారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, జనార్ధన్, అబ్దుల్ కరీం, ఎస్సై ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్పీ చే పోలీసులకు రివార్డులు

నిందితులను పట్టుకోవడానికి శ్రమించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందిస్తూ నగదు రివార్డ్ అందజేశారు. రాష్ట్రం లోనే సంచలనం రేపిన మహిళలపై సామూహిక అత్యాచార ఘటన ఛేదించడానికి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు స్థానిక డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో సీఐల పర్యవేక్షణలో



ఎస్.బి., స్పెషల్ పార్టీ, ఐడి పార్టీ పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టి 5 మంది నిందితులను అరెస్ట్ చేసి వారికి రిమాండ్ కు పంపడం జరిగింది. నిందితులను పట్టుకోవడా నికి శ్రమించిన సిఐలు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి నగదు రివార్డును అందించారు.

## ప్రశ్నలను రేకెత్తించే కథలు రచించాలి..

**-పుస్తకావిష్కరణ సభలో రచయితలు**

ప్రజాభూమి, హిందూపురంటౌన్




కవులు, రచయితలు ప్రశ్నలను రేకెత్తించే కథలు రచించాల్సిన అవసరం ఉందని కవులు, రచయితలు అభిప్రాయ పడ్డారు. పట్టణంలోని ఎన్.ఎస్ .పి. ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి రచించిన "కొన్ని చీకట్లూ ఓ వెలుతురూ' కథా సంపుటిని రచయిత సడ్డపల్లె చిదంబర్ రెడ్డి మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ వేంపల్లి షరీఫ్, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ హాజరై ప్రసంగించారు. పుస్తక రచయిత, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి వ్రాసిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పలువురు వక్తలు హాజరై ప్రసంగించారు. కౌమార దశ దాటి అప్పుడే యవ్వనం లోకి అదుగుడుతున్న ఆశావాహులు యువతులు కొత్త తరానికి రెక్కలు సాచి ఎగరడానికి లక్ష్యం వైపు పయనిస్తున్న క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను రచయిత వివరించిన తీరు అమోఘమని సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. కుల గౌరవం.. కాలు, కట్టుబాట్ల పేరుతో జరిగే బలవంతపు పెళ్లిళ్లు బాల్య వివాహాలు, వివిధ రకాల ప్రలోభాలతో జరిగే మోసాలు తదితర సమస్యల న్నింటినీ సవాళ్లుగా ఎదిరించి జీవిత ప్రగతి పథంలో ఏ విధంగా ముందుకు దూసుకెళ్లాలో తన రచనలో రచయిత కథా వస్తువులుగా వీటిని తెరకెక్కించిన విధానం స్ఫూర్తిదాయకమని కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత వేంపల్లి షరీఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ హరి, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు సిద్ధగిరి శ్రీనివాస్, పుస్తక ప్ర చురణకర్త అరుణాంక్, రచయితలు కల్లూరి రాఘవేంద్రరావు, శౌంఠి జయ ప్రకాష్, చైతన్య గంగిరెడ్డి, చింతా గంగిరెడ్డి, రాజశేఖర్ బడ్డి, డా. అశ్వర్థ నారాయణ, దేవిశెట్టి రామన్న, జి. అశ్వర్థరెడ్డి, రచయిత్రి మాడుగుల సులోచన, రూపలేఖ, కళాశాల పూర్వ విద్యార్థి ఎం.ఆర్ కవిత, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. ఎస్. శ్రీలక్ష్మి, కళాశాల అధ్యాపకులు యశోద, భోజప్ప, రవినాయక్, పార్వతి, సుమంగళి, అశ్వర్థప్ప, సుబ్బరాయుడు, రంగనాయకులు, బాలరెడ్డి, శశికుమార్, కళావతి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను సజావుగా పంపిణీ చేయాలి : కలెక్టర్

ప్రజాభూమి, కడప

కడప ప్రజలకు సజావుగా ఇసుక పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో ఇసుక పంపిణీ పై సంబంధిత అధికారులతో, ఇసుక ఏజెన్సీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏడు ఇసుక రీచ్‌లలో ఇసుక అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. పెండ్లిమర్రి మండలం పరిధిలోని నందిమండలం, కొత్త గంగిరెడ్డిపల్లి, కొండూరు, మాచనూరు, వల్లూరు మండలంలోని పైడి కాలువ, కొండాపురం మండలంలోని బెడుదూరు, చక్రాయపేట మండలంలోని మారెళ్ళ మడక ఇసుక రీచ్‌లలో ఈనెల 16 నుంచి ఆన్‌లైన్, ఆఫ్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చునని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆఫ్ లైన్ ద్వారా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చేసుకోవచ్చు అన్నారు. ఆఫ్ లైన్ ద్వారా రీచ్ వద్దకే వినియోగదారుడు వెళ్లి బుక్ చేసుకోవచ్చు అని చెప్పారు. ఇందుకు సంబంధించి వినియోగదారుడు సొంత వాహనం లేదా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన వాహనంలో ఇసుకను తీసుకోపోవచ్చునన్నారు. ఇందులో ఇసుకను 50 శాతం ఆన్‌లైన్ 50 శాతం ఆఫ్‌లైన్‌కు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఇ బుకింగ్ సంబంధించిన పంపిణీలో ఏపీ మేనేజ్మెంట్ యాప్ సిస్టంలో చేసుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో జెసి అదితి సింగ్, జిల్లా మైన్స్ అధికారి సూర్యచంద్ర రావు, ఆర్ఐ విమలమ్మ, తాత్కాలిక ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677